

# వెల్లువెత్తిన ఎండుమిర్చి

ఖమ్మం మార్కెట్‌కు
ఒక లక్ష 5వేల బస్తాల మిర్చి
క్వింటా 14125 రూపాయలు
పలికిన జెండా పాట
ఈనెల 26 నుంచి మార్కెట్‌కు వరస సెలవులు
మార్చి 1 శనివారం పనిచేయనున్న మార్కెట్

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 25, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# హర హర మహాదేవ

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న దేవాలయాలు

శివనామస్మరణతో మారుమోగనున్న జాతరలు
రేపే మహాశివరాత్రి వేడుకలు
ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శివరాత్రికి ముస్తాబైనా శివాలయాలు

**ఖమ్మం/ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:** దేవదేవుడైన ఆ మహాదేవుని పుణ్య దర్శనం కలిగే భాగ్యం రానే వచ్చింది. రేపటినుండి జరిగే మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శివనామస్మరణతో ఆలయాలు మారుమోగనున్నాయి. జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం తీర్ధాల సంగమహేశ్వరాయలయం, కూసుమంచి గణేశ్వరాలయం, కారేపల్లి మండలం కోటిలింగాల, పెనుబల్లి మండలం నీలాద్రీశ్వరాలయం, మధిర లోని మృత్యుంజ స్వామి,తల్లాడ మండలం రామలింగేశ్వర దేవాలయం, సత్తుపల్లి కాకర్లపల్లి శివాలయం,బేతుపల్లి శివాలయం,వైరాలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, అన్నపురెడ్డిపల్లి మల్లిఖార్జునస్వామి దేవాలయం, నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, బ్రాహ్మణ బజార్‌లోని రామలింగేశ్వరస్వామి, రజక వీధిలోని అరుణాచలేశ్వరాలయం, నిజాంపేట శివాలయం, పిఎస్ఆర్ రోడ్ శివాలయం,శ్రీమాత కనకదుర్గ నాగలింగేశ్వరస్వామి, ధ్వంస్లపురం శివాలయాలలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు.మంగళవారం నుంచి ఈ ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

2వ పేజీలో...



# నడివీధికి నడిసొచ్చిన.. నట్టడవులు

కర్మవీరులకు నిత్య"అ" మంగళం
ఛత్తీస్‌గఢ్ బాలకార్మికుల వెట్టిచాకిరీ
దళారీల శ్రమ దోపిడీ
మధ్యవర్తిత్వానికి భారీ కమీషన్లు
తెలంగాణా భూభాగంలోకి వేలాదిమంది అమాయకులు
ఆ రాష్ట్రంలో ఉపాధి లేకే భారీ వలసలు
ఇందులో మైనర్ బాలికలే అత్యధికం
దారిద్ర్యాన్ని రూపుమాపలేని చట్టాలు
దశాబ్దాలు గడుస్తున్నా ఇదే దౌర్భాగ్యం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

"శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదనీ..కష్టజీవులకు కర్మవీరులకు నిత్య మంగళం నిర్దేశిస్తూ.." అంటూ శ్రీశ్రీ మహాకవి తన "మహాప్రస్థానం"లో శ్రామిక శక్తి కి ఇచ్చిన ఆశీర్వాదాలు., ఎన్నితరాలు గడిచినా ప్రాతహ్స్మరణీయమే. కూలీనాలీ చేసుకుని కండలు కరిగించే వర్గాలను ఆయన "కర్మవీరులని" ఉవాచించడం అది ఆయనకే చెల్లు.

2వ పేజీలో...




# సుడా చైర్మన్ గిరి కోసం మంత్రి తుమ్మల ఉడుం పట్టు

2వ పేజీలో...

కాదు, కాదు అంటున్న భట్టి, పొంగులేటి
సీఎం వద్ద ఎటూ తేలని పంచాయతీ
సూడా చైర్మన్ గిరి నేను సూచించిన నేతకే ఇవ్వాలి
డైరెక్టర్ పదవుల్లో కూడా మెజార్టీ కావాలి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన ఖమ్మం తో పాటు తెలంగాణలోని అతిపెద్ద నగరాల్లో ఖమ్మం ఒకటి అయ్యినందున అక్కడ ప్రాధాన్యత తనకే ఇవ్వాలంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద గట్టిగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడూ నామమాత్రంగా ఉన్న స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సూడా) ఇప్పుడూ అధికార పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది.మొదట 2015 లో సూడా ఖమ్మం కార్పొరేషన్ తో పాటు వైరా మున్సిపాలిటీ ని కలిపి ఏర్పడింది. ఇప్పుడు జిల్లాలోని మూడు మండలలైన కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు మండలాలు మినహా 17 మండలాలు

# డిప్యూటీ సీఎం వ్యక్తిగత సహాయకులు హఠాన్ మరణం

నివాళులర్పించిన భట్టి

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులుగా పనిచేస్తున్న శ్రీనివాసరావు సోమవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ వార్త తెలుసుకున్న డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదు నుండి తన కార్యక్రమాలు అన్నిటిని





9వ పేజీలో...

## హర హర మహాదేవ..!!

(మొదటి పేజీ తరువాయి..)

దేవదేవుడైన ఆ మహాదేవుని పుణ్య దర్శనం కలిగే భాగ్యం రానే వచ్చింది. రేపటినుండి జరిగే మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శివనామస్మరణతో ఆలయాలు మారుమోగనున్నాయి. ఖమ్మం నగరంలోని శ్రీ గు ంటు మల్లేశ్వరస్వామి ఆలయం, బ్రాహ్మణ బజార్ శివాలయం తదితర శివాలయాలు శివరాత్రి పర్వదినాన్ని వైభవంగా జరిపేందుకు ఏర్పాటు సిద్ధం చేశారు. కాల్వోడ్డులోని శ్రీభ్రమరాంబ సమేత గుంటుమల్లేశ్వరస్వామి ఆలయానికి 400ఏళ్ళ పైగా చరిత్ర సంతరించుకుంది. స్వయంభు ఆలయంగా ప్రసిద్ధిగాంచి భక్తుల కోరికలు తీర్చే శైవక్షేత్రంగా వీరజిల్లుతొంది. 400సంవత్సరాల క్రితం దేవాలయం ప్రాంతం వ్యవసాయ క్షేత్రంగా ఉండేది. ఓ రైతు కాలువ త్రవ్వుతుండగా గడ్డపారకు ఒక శిల తగిలింది. దానిని పరిశీలించగా శివలింగం కనిపించింది. దానిని వెలికితీసి ఆనాటి నుండి పూజలు నిర్వహిస్తున్నారు. జ్యోతిర్లింగాలలో ఒకటైనా కేదార్‌నాథ్ స్వామి రూపంలో స్వామి భక్తులకు దర్శనమిస్తున్నాడు. స్వయంభు కావడం వలన భక్తులు స్వయంగా అభిషేకాలు చేసుకునే అవకాశం ఉంది. పూర్వం స్వామి వారు రెడ్డిరాజులకు ఇలవేల్పుయ్యారు. దాంతో ఖమ్మం ఖిల్లను కట్టిన రెడ్డి రాజులు స్వామి వారికి ఆలయాన్ని నిర్మించారు. శ్రీ వీరభద్రస్వామి, శ్రీరామలిం ేగశ్వరస్వామి, శ్రీ కోటేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాల ప్రతిష్ట జరిపినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అవధూత సరస్వతి స్వామి, ప్రత్యేకంగా విచ్చేసి 1958లో అతిరుద్రాయాగం నిర్వహించారు. క్షేత్రాభివృద్ధి నిమిత్తం ధర్మకర్త మండలిని ఏర్పాటు చేసి ఆలయాన్ని పునరుద్దరించి శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్యస్వామి, భ్రమరాంబ, నందిశ్వర, ధ్వజస్తంభ, నవగ్రహా మండపం, ముఖమండంపం ఏర్పాటు చేశారు. చైర్మన్ కొప్పు నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖమండప నిర్మాణం, ధ్వజస్తంభం, భ్రమరాంబ,సుబ్రమణ్యేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్టాపన చేశారు. తెలంగాణలో ఎక్కడ లేని విధంగా శ్రీ మేధ దక్షిణామూర్తి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాములూరి వీరభద్రశర్మ, దాములూరి కృష్ణశర్మలు మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంల స్వామి వీరజిల్లుతున్నారని, ఆలయంలో స్వామి వారికి నిత్యాభిషేకాలు జరుగుతున్నాయని తెలిపారు. శైవ భవన రీతిలో పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామిని దర్శిస్తే సకాల కార్యాలు నెరవేరుతాయని, స్వామి మహాత్యాం ఎంతో గొప్పదన్నారు. శివరాత్రి సందర్భంగా బుధవారం అభిషేకాలు, కుంకుమ అర్చనలు జరుగుతాయి. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం గ్రామోత్సవం పెద్దయెత్తున నిర్వహిస్తారు. భక్తులు శివరాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. అదే విధంగా బ్రాహ్మణబజార్ శివాలయంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిపేందుకు ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. అభిషేకాలు, శివపార్వతి కళ్యాణం నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల జాతర కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శివాలయాలు ముస్తాబు అయ్యాయి. హర హర మహాదేవ ..శంభో శంకర నామస్మరణలు భక్త పర్వశంతో గోచరించనున్నాయి. రేపటి నుంచి మూడు రోజులపాటు జాతరలు కనువిందు చేయనున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే పుణ్య స్థానాల ఆచరించి ఆ దేవదేవుని దర్శనం చేసుకోనున్నారు. ఆలయాళ నిర్వాహకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. తీర్థాల జాతరకు దాదాపు రెండు లక్షల మంది భక్తులు తరలి వస్తారని నమ్మకంతో అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్టీసీ బస్సులు పెద్ద ఎత్తున ఏర్పాటుచేసి భక్తులను తరలించనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు ఇప్పటికే ముస్తాబయ్యాయి.భక్త పరవశంలో భక్తజనం : మహాశివరాత్రి అంటేనే హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు. శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసం ఫిబ్రవరి లేదా మార్చి లో వచ్చే రోజునే మహాశివరాత్రి అంటారు.మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో శివుడికి పూజ ఇలా చేస్తే సంవత్సరం మొత్తం శివానుగ్రహం వల్ల అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు. ఈ క్రమంలో లింగోద్భవ సమయం ఎప్పుడు ఉందో తెలుసుకుందాం.మహాశివరాత్రిరోజు రాత్రి 11.30 నిమిషాల నుంచి అర్ధరాత్రి 1.00 గంట మధ్య ప్రాంతంలో ఉన్న సమయాన్ని ఖిలింగోద్భవ కాలంఖి అనే పేరుతో పిలుస్తారు. ఈ లింగోద్భవ కాలాన్ని నాలుగు భాగాలుగా విభజించాలి. ఒక్కొక్క సమయంలో శివుడికి ఒక్కొక్క రకంగా పూజ చేస్తే శివానుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. లింగోద్భవ కాలంలో మొదటి భాగంలో శివుడికి ఆవుపాలతో అభిషేకం చేసి, పద్మ పుష్పాలతో పూజ చేయాలి.

### దీపం వెలిగించండి

మహా శివరాత్రి రోజు ఎవరైన సరే ఎర్రటి కొత్త ప్రమిదలో దీపం వెలిగించి ఖిదారిద్ర దహన శివఖి స్తోత్రాన్ని చదివితే మహా పుణ్యం కలుగుతుంది. శివరాత్రి రోజు ఉదయం లేదా సాయంత్రం, రాత్రి ఎప్పుడైనా సరే ఈ దీపాన్ని వెలిగించవచ్చు. దీనివల్ల శివానుగ్రహంతో జన్మజన్మల దరిద్రం తొలగిపోతుందని వేద పండితులు తెలియజేస్తున్నారు.శివరాత్రి రోజు తెల్లటి అన్నంతో శివలింగం లాగా తయారు చేయాలి. ఆ శివలింగానికి పుష్పాలతో పూజ చేసి బెల్లం ముక్క నైవేద్యంగా సమర్పించాలి. ఆపై దానిని పారే నీటిలో విడిచిపెట్టాలి. ఇలా చేస్తే సంవత్సరం మొత్తం ధనపరమైన సమస్యలు ఉండవనే నమ్మకం ఉంది. ధనపరమైన సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉంటున్నారా?

అవకాశం లేని వాళ్లు ఈ మంత్రం పఠిస్తే సరిపోతుంద టపంచ సౌగంధికఖి తాంబూలం:శివరాత్రి రోజు ఒక తాంబూలం సమర్పించడం ద్వారా కూడా పరమశివుడి సంపూర్ణ అనుగ్రహం పొందవచ్చు. అది ఏంటంటే ఖిపంచ సౌగంధికఖి తాంబూలం. యాలకులు, జాజికాయ, జాపత్రి, దాల్చిన చెక్క, లవంగాలను పంచ సౌగంధికాలుగా చెబుతారు. ఆ సమయం రేపు శివాలయాలను దర్శించుకుని శివపార్వతుల దర్శన భాగ్యం ద్వారా అన్ని శుభాలు కలుగుతాయని నమ్మకంతో పుణ్య స్థానాలు ఆచరించి భక్తి భావంతో శివనామ స్మరణం చేసి దేవ దేవుని అనుగ్రహం తో మహాభాగ్యంగా కలగనుంది. ఓం నమో శివాయ: హర హర మహాదేవ.. శంభో శంకర.!!

## నట్టడవులు నడివీధికి నడిచొచ్చాయి

(మొదటి పేజీ తరువాయి..)

అదే వరుసలో ఈ కష్టజీవులకు “నిత్య మంగళం” జరగాలనీ శ్రీరంగం వారు నిర్దేశించారు. స్వస్తివాక్యాలు సంధానిస్తూ.,స్వర్ణవాద్యాలు సంరావించారు. కానీ దేశానికి సా ్వతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు దాటిపోతున్నా.,మన శ్రమైక జీవనానికి సౌందర్యమేది ? మంగళమేది ? ఫట్టుమని పదారేళ్లయినా నిండని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర వలస గిరిజన బాలబాలికలు మన తెలంగాణా భూభాగంలో వెట్టి చాకిరీ చేస్తుంటే చూస్తూ ఎలా అన్నం తినగలం. మరి ఇది “అమంగళం” కాక మరేంటి ? ఎక్కడివారైనా మరెక్కడికైనా భూక్తికోసం వలస వెళ్ళడాన్ని ఇక్కడ తప్పు పట్టట్లేదు. అది నేరం కూడా కాదు. ఐతే ఉదాహరణకు ఒక్క అశ్వారావుపేట పట్టణంలోనే వేల సంఖ్యలో ముక్కుపచ్చలారని ఆ ఆదివాసీ బిడ్డలు అనుభవిస్తున్న నరకాన్ని కళ్ళారా చూశాక ఈ వ్యాసాన్ని రాయాలనిపించింది. తలితండ్రుల ఆలనాపాలనలో గారాబంగా పెరగాల్సిన వయస్సులో ఈ అభాగ్యులంతా ఫ్యాక్టరీల్లో, భవననిర్మాణ విభాగాల్లో, ఇతరత్రా అనేక రంగాల్లో బానిసలుగా బతుకుతుంటే సభ్య సమాజం కనీసమైనా జాలి చూపి నిట్టూర్చాలి. వాళ్ళ జన్మస్థానాల్లో ఈ పాటి పనులు కూడా చేసుకు బతకడానికి గతిలేనప్పుడు మరి ఇలా వలస రాక ఏం చేస్తారు పాపం. ఐతే బాధాకరమేమంటే ఆ బాల కార్మికుల్ని దిగుమతి చేసుకోవడం, వాళ్ళ కష్టంతో వ్యాపారాలు చేసి లక్షలు గడించడం వంటి చర్యలు కళ్ళనీళ్ళు తెప్పిస్తున్నాయి. కొందరు దళారీలు ఆ రాష్ట్రంలోని అక్కడి బ్రోకర్లతో కాం ట్రాక్టులు కుదుర్చుకుని, పెద్దసంఖ్యలో బాలబాలికలను తెప్పించుకుని ఇక్కడ క్యాంపులు పెడుతున్నారు. ఇందాక చెప్పినట్లు పారిశ్రామిక, లేదా భవన నిర్మాణ అవసరాలకు ప్రధానంగా ఈ స్థానిక దళారీలు వారి వద్ద కట్టుబడిపోయిన మైనర్ కూలీలను సప్లయ్ చేస్తున్నారు. ఎవరైతే శ్రమిస్తారో వాళ్ళమీద పలుకుతున్న కూలీరేటేమిటో వాళ్ళకే తెలియదు. దీన్ని మధ్య దళారీ నిర్దేశిస్తారు. ఉదాహరణకు ఒక మైనర్ రోజు కూలీని ఆ దళారీ రూ.600 గా ఖరారుచేసి పనిలోకి పంపుతాడు. వీళ్ళని ఎవరైతే ఎంగేజ్ చేసుకుంటారో ఆ కాంట్రాక్టర్లు., ఈ కూలీని నేరుగా ఆ మైనర్‌లకు ఇవ్వడానికి వీల్లేదు. వారాంతంలో “బ్రోకర్” చేతికే ఇవ్వాల్సి ఉంటుంది. ఆపైన అతని దయ కర్మవీరుల ప్రాప్తం. కేవలం రోజుకు రూ.400కి మించి ఇవ్వడంలేదని తెలుస్తున్నది. అంటే ఒక రోజుకు ఓక తలపై ఈ మధ్యవర్తికి లేదా సప్లయిర్‌కి రూ.200 గిట్టుబాటు అవుతుందన్నమాట. ఇలా వందలసంఖ్యలో బాలబాలికలు వీళ్ళ గుప్పిట్లో నలిగిపోతున్నారు. దీన్ని బట్టి చూస్తే ఈ శ్రమదోపిడీ ద్వారా ఎన్ని లక్షలు గడిస్తున్నారో, కష్టపడకుండా కూర్చుని ఎలా ధనవంతులవుతున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈసందర్భంగా ఇంకో ముఖ్యమైన మాట చెప్పడం మరిచాం. కష్టపడి చమటోడ్చి పనిచేసే వారిని శ్రీశ్రీ మహాశయుడు “కర్మవీరులని” నిర్దేశించారు కదా. కానీ 14ఏళ్ళ లోపు వయసున్న బాలబాలికలతో అసలు ఇలా చాకిరీనే చేయించకూడదు. అందువల్ల ఈక్యాటగిరి ఈ కోవలోకి రానేరాదు. కాకపోతే పోలికకోసం ఇలా వాడుకోవాల్సి వచ్చింది. సరే అసలు విషయంలోకి మళ్ళీ వెళితే.,పెద్దసంఖ్యలో దిగుమతి చేసుకున్న ఈ పసికందులచేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. సాయంత్రం 6 దాటినా కొన్నిచోట్ల (అశ్వారావుపేట చుట్టుపక్కల) పీక్కుతింటూ కనీస మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. నెలల తరబడి వీళ్ళు వాళ్ళ తలితండ్రులకు దూరంగా దుర్భరజీవనాన్ని సాగిస్తున్నారు. కొందరికైతే కేవలం ఒకే జత బట్టలు. రోజూ సాయంత్రం ఉతుక్కోవడం తెల్లారి వేసుకుని పనిలోకి రావడం. సరయిన ఆహారం వేళకుండదు. అయినవారి ప్రేమకు దూరం. బడుల్లో ఉండాల్సిన బాల్యంలో అష్టకష్టాలు. అందునా ఉన్నఊర్లో కాదు. వేల కిలోమీటర్ల దూరంలో భాష తెలియని చోట అగచాట్లు. ఇలా ఒకటికాదు చెప్పుకుంటూ పోతే వాళ్ళ బాధలను రోజులతరబడి చెప్పుకోవచ్చు. దళారీలను కూడా తప్పు పట్టడం సరికాదేమో. ఇంకోటేమంటే అసలు ఈ ఛత్తీస్‌గఢ్ వలస కూలీలే లేకపోతే అశ్వారావుపేట తో సహా చుట్టుపక్కల ఎక్కడా ఇక్కడిపుల్ల తీసి అక్కడ పెట్టే శ్రమశక్తే దొరకడంలేదు. ల్యాబర్ టైట్ అయ్యారు. మరి ఈ పరిస్థితుల్లో స్థానిక అవసరాలకు ఆ బాలబాలికలే దిక్కయిపోవడం, దళారీకూడా ఎంతో కొంత ఆశించడం ఒకరకంగా అనివార్యమే.

### నివారి ంచలేని చట్టాలు

బాల కార్మిక వ్యవస్థని అడ్డుకోడానికీ అలానే 9-14 ఏళ్లవయసు మధ్యగల బాలబాలికల విద్యను ప్రోత్సహించడానికీ దేశవ్యాప్తంగా ఎన్నో చట్టాలను రాసుకున్నాం. అవేవీ అక్కరకు రావడంలేదు. నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్(ఎన్‌సిఎల్‌పి), ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటక్షన్ స్కీం(ఐసిపిఎస్) వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలెన్నో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి పేరుకి రికార్డుల్లో ఉన్నాయి. పేద బాలల బ్రిడ్జ్ఎడ్యుకేషన్, వృత్తివిద్య, మధ్యాహ్నభోజన సదుపాయం, స్టైఫండ్, వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని నిర్దేశించుకున్నా ఫలితాలు శూన్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 ప్రకారం 14ఏళ్ళ లోపున్న బాలబాలికలను కూలీలుగా తయారుచేయకుండా, చదివించాలని చెబుతున్నది. తదనుగుణంగానే కేంద్ర కార్మికశాఖ అనేక చర్యలు తీసుకున్నా వెనుబడ్డ ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల పిల్లలకు ఈ న్యాయం అందడంలేదు. బస్తర్ రీజియన్‌లోని కొండగోన్, నారాయణ్‌పూర్, జగ్దల్‌పూర్, కన్‌కేర్, జష్పూర్, సూరజ్‌పూర్, రాయ్‌గర్, ప్రాంతాలనుంచే బాలబాలికల వలసలు అధికంగా ఉన్నాయి. ఈ చైల్డ్ ట్రాఫికింగ్ మీద ఛత్తీస్‌గఢ్ లో కూడా అనేక ఫిర్యాదులు అక్కడి పోలీస్‌కి అందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2018లో కొండగాన్ ఎస్‌పి సుశీల్‌కుమార్‌కి కొందరు తలితండ్రులు ఈమేరకు కంప్లయింట్ ఇచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయి. తమ పిల్లలను వెట్టిచాకిరీ కోసం ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేస్తున్నారని, ఇక్కడ చెప్పిన ధర కాకుండా దోపిడీ చేస్తున్నారనేది ఆ ఫిర్యాదు సారాంశం. ఈ క్రమంలో ఆ రాష్ట్రంకూడా వలస అంశంమీద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తున్నది. ఏదిఏమైనా దీన్ని మానవీయకోణంలో చూడాలి. ఈ సమాజ రుగ్మతను అగ్గితో కడిగేయాలి. నట్టడవులు నడివీధికి నడిచి రాకుండా చూడాలి. నట్టడవులు అంటే అనాగరికమనే భావనకోసం పోల్చినది. ఇంతటి అధునాతన పోకడలకు అలవాటుపడ్డ మన సమాజంలోని ఆ నట్టడవులు నడిచిరాకుండా, ప్రతీ మనిషీ మనిషిగా బతికే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమీద ఉంటుంది.

## సూడా చైర్మన్ గిరి కోసం మంత్రి తుమ్మల ఉడుం పట్టు

(మొదటి పేజీ తరువాయి..)

323 గ్రామ పంచాయతీ లలో విస్తరించింది.దింతో సూడా చైర్మన్, డైరెక్టర్ల పదవులపై జిల్లా కాంగ్రెస్ లో కాకలు రేపుతోంది. దీని పరిధిలో ముగ్గురు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఇద్దరూ ఎంపీ ఉండటంతో ఈ పదవిని తమ వర్గీయుల కోసం దక్కించుకోవడం కోసం పోటీ పడుతున్నారు. ప్రధానంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి తో పాటు వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు రామదాసు నాయక్,మట్ట రాగమయి నియోజకవర్గాలు కూడా సూడా పరిధిలోనే ఉన్నాయి. దింతో స్థానికంగా ఉండే నేతలు, మంత్రులు,ప్రజా ప్రతినిధులు పై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉంది. దింతో సూడా చైర్మన్, డైరెక్టర్ల పదవులు పీఠ ముడిలా బిగించుకు పోయాయి.జిల్లాకు ఖమ్మం కేంద్ర మైనందున ఈ పదవిని తాము సూచించిన నేతకే ఇవ్వాలని తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో క్యాబినెట్ స్థాయి మంత్రి పదవి తర్వాత సూడా చైర్మన్ గిరి అంతటి ప్రాముఖ్యత సంతరించుకుంది. దింతో ఈ పదవిపై భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టుబడుతున్నప్పటికి తుమ్మల మాత్రం జిల్లాలోని రాజకీయ ప్రాధాన్యత దృశ్య తాను సూచించిన వారికే ఇవ్వాలని కోరుతున్నారు. ముగ్గురు మంత్రులు కూడా ఈపదవిని తమ వర్గీయులకు దక్కే విధంగా ప్రయత్నిస్తుండటంతో సీఎంకు తలనొప్పిగా మారింది. ప్రధానంగా జిల్లాలోని ఖమ్మం కార్పొరేషన్, వైరా,మధిర,సత్తుపల్లి మున్సిపాలిటీలు సూడా పరిధిలోనే ఉన్నాయి.అలాగే ఖమ్మం అర్బన్,రఘునాథ పాలెం,ఖమ్మం రూరల్,తిరుమలయ పాలెం,కుసుమంచి,నేలకొండపల్లి, ముదిగొండ,చింతకాని,కొనిజర్ల మండలలతో పాటు తల్లడ, వైరా, బోనకల్, మధిర, ఎర్రుపాలెం, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో సూడా విస్తరించి ఉంది. గతంలో చైర్మన్ తో పాటు 14 మంది డైరెక్టర్లను నియమించారు. రెండేళ్ల కాల పరిమితితో పాలక వర్గాన్ని ప్రభుత్వం నియమిస్తోంది. గతంలో ఖమ్మం కార్పొరేషన్ తో పాటు వైరా మున్సిపాలిటీలోని నాలుగు మండలాలు మాత్రమే సూడా పరిధిలో ఉండేవి. ప్రస్తుతం మూడు మండలాలు మినహా జిల్లాకు మొత్తం విస్తరించి ఉండటంతో దీనికి అత్యంత్య ప్రాధాన్యత సంతరించుకుంది. దింతో డైరెక్టర్ల స్థానాలు పెంచి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.సమగ్ర మాస్టర్ ప్లాన్....సూడా పరిధి పెరగడంతో పాటు నిధుల విడుదల కూడా అదే స్థాయిలో ఉండే అవకాశం ఉండటంతో నేతల దృష్టి దీనిపై పడింది.ప్రధానంగా సూడా పరిధిలో లేఅవుట్ల కు అనుమతులు, అభివృద్ధి పనులు,సమగ్ర మాస్టర్ ప్లాన్ దీని పరిధిలో ఉండటంతో ఈ పదవిని ఆశించే వారి సంఖ్య పెరిగింది. జిల్లా కోపారేటివ్ సెంట్రల్ బ్యాంకు(డీసీసీబీ)చైర్మన్ పదవి భట్టి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరకు దక్కడంతో ఈపదవిని రాజకీయ ప్రాధాన్యత దృశ్య ఖమ్మం నియోజక వర్గానికి చెందిన నేతకే ఇవ్వాలని తుమ్మల బలంగా వాదన వినిపిస్తున్నట్లు తెలుస్తోంది.దింతో ఈపదవి ఎవ్వరిని వరిస్తోందని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేకిస్తోంది.

## వెల్లువెత్తిన ఎండుమిర్చి

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఎండుమిర్చి ఖమ్మం వ్యవసాయ మార్కెట్కు సోమ వారం మరోసారి రికార్డ్ స్థాయిలో ముంచెత్తింది. ఇటీవల ఒకరోజు లక్ష బస్తాలు మార్కెట్కు రాగా సోమవారం 1, లక్ష 5,000 బస్తాలు ఎండుమిర్చి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు వచ్చింది. ఇదిలా ఉంటే జెండా పాటగా హైయెస్ట్ ధర క్వింటా మిర్చి 14 వేల నూట ఇరవై ఐదు రూపాయలు పలికింది. ఇక 26వ తేదీన మహాశివరాత్రి కావడంతో మార్కెట్కు సెలవు ప్రకటించారు అదేవిధంగా 27వ తేదీ కూడా శివ జాగారం ఉండడంతో ఆరోజు కూడా మార్కెట్కు సెలవు ప్రకటించారు. 28వ తేదీ అమావాస్య కావడంతో ఆరోజు కూడా మార్కెట్ కు సెలవు ఉన్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా మార్చి ఒకటవ తేదీన శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యధాతథంగా పనిచేస్తుందని ఈ విషయాన్ని మార్కెట్ వినియోగదారులు అందరూ గమనించాలని ఆయన కోరారు.

# వీళ్లే దోపిడి దొంగలు?



### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఖమ్మం పోలీసులు విజ్ఞప్తి
### వైరా ఘటనలో నిందితుల ఫొటోలు విడుదల
### పౌరులు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి

వైరా,ఫిబ్రవరి24,(ప్రభాతవార్త):

వైరాలో ఈనెల12న పట్టపగలు ఒంటరి వృద్ధ మహిళను బంధించి దోపిడికి పాల్పడిన ఘటనలో అనుమానితులు వారు ఉపయోగించిన కారు ఫొటోలను వైరా పోలీసులు విడుదల చేశారు. వైరాలో సర్వే పేరుతో వచ్చిన నలుగురు దుండగులు శీలం వెంకట్రావమ్మ అనే వృద్ధ మహిళను పట్టపగలే నిర్బంధించి రూ.15లక్షలు విలువైన 18 తులాల బంగారు ఆభరణాలను దోచుకున్న విషయం విధితమే. పోలీసుల తమ దర్యాప్తులో భాగంగా అనుమానితుల ఫొటోలు సేకరించి విడుదల చేశారు. దుండగులు తెలుపు రంగు కారులో వచ్చి దోపిడికి పాల్పడ్డారు. ఈ నలుగురిలో ఒకరు పోలీస్ యూనిఫామ్ ధరించాడు. సర్వే గురించి వచ్చిన వారిలో మాట్లాడి ఆమె ఇంట్లోకి నెట్టివేసి కాళ్ళు చేతులు నోరును ప్లాస్టర్‌తో చుట్టి కట్టేసి ఇంట్లో ఉన్న సొత్తును దోచుకొని వచ్చిన కారులోనే పారిపోయారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నలుగురు దుండగులు ఫొటోలు గుర్తించి విడుదల చేశారు. అలాగే ఐదో వ్యకినత దోపిడి ప్రాంతానికి బయట సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. దుండగులను ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని, తగిన పారితోషికం ఇస్తామని వైరా ఏసిపి రెహమాన్ తెలిపారు. ఏసిపి వైరా 8712659146, సిఐ వైరా 8712659147, ఎస్‌హెచ్‌వో వైరా 8712659148 చరవాణి నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## మద్దతు ధర చట్టం అమలు చేయాలి-పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### మార్చి30న వైరాలో రైతు సంఘం సభ
### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు

వైరా,ఫిబ్రవరి24,(ప్రభాతవార్త):

నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయడం కోసం దేశవ్యాప్తంగా రైతు సంఘాలు పోరాటం చేస్తే వాటిని రద్దు చేయడం జరిగిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు అన్నారు. సోమవారం వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం నందు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం మరో రూపంలో నల్ల చట్టాలను అమలు చేసి కార్పొరేట్ సంస్థలకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు. దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలు అందరూ రైతులు ఏకమై ఢిల్లీ సరిహద్దులో




ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. పాలకు పరిపాలనలు రైతులను పదేపదే మోసం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కనీసం మద్దతు ధర చట్టం తీసుకురావాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫి సక్రమంగా జరగలేదని అన్నారు. ప్రభుత్వ మాత్రం 100% రైతు రుణమాఫి చేశామని చెబుతుంది. అది కేవలం మాటలకే తప్ప చేతల్లో అమలు చేయలేదన్నారు. ఖమ్మం జిల్లాలో రైతన్న సమస్యలు పరిష్కారం కోసం కనీసం మద్దతు ధర చట్టం అమలు చేయడం కోసం మార్చి30న వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం నందు జరిగే తెలంగాణ రైతు సంఘం మహాసభల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, రైతులు పక్షాన పోరాటం జరుగుతుందని బాగం తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా రామకోటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్ర బాబు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, రైతు సంఘం ఆఫీస్ మెడికంటి వెంకటరెడ్డి, బండారుపల్లి ముత్తయ్య, కొండా రామకృష్ణ, అమరనేని పరశురాములు, మూల వెంకటరత్నం, కూచిపూడి రవి, పవన్, వెంగళ ఆనందరావు, మిట్టపల్లి రాఘవరావు, డాక్టర్ కాపాముర‌ళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వారబందీ విధానం రద్దు చేయాలి

### గ్రీవెన్స్ లో అధికారులకు సిపిఎం పార్టీ నాయకుల వినతి

కొణిజర్ల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :

సాగర్ జలాల వారబందీ వినియోగ విధానాన్ని రద్దు చేసి పూర్తి స్థాయిలో పంటలకు నీళ్లు అందించాలని సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం సందర్భంగా స్థానిక కొణిజర్ల మండల అధికారులకు సిపిఎం నాయకులు పలువురు రైతులతో కలిసి వినతిపత్రం అందించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొణిజర్ల మండలంలో వ్యవసాయ భూములు అధిక శాతం




సాగర్ ఆయకట్టుపైనే అదరపడి రైతులు పలు పంటలు పండిస్తుండగా, అట్టి సాగర్ జలాలను ప్రస్తుతం వరబందీ విధానంలో విడుదల చేస్తూ ఉండగా తద్వారా చివరి ఆయకట్టు రైతులకు నీళ్లు అందక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మొరపెడుతున్నారని తెలిపి, అసలే ఓ ప్రక్కన రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక మానసిక క్షోభను అనుభవిస్తుండగా, ఆ కాస్త పంటలుకు నీళ్లు అందక ఎండి పోతే రైతులకు కోలుకోలేని నష్టం జరుగుతుందని ఇట్టి సమస్యపై తక్షణమే అధికారులు స్పందించి సంబందిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వారబందీ విధానాన్ని రద్దు చేసి నిర్విరామంగా సాగర్ జలాలు అందించి రైతులను ఆదుకోవాలని కోరినారు. వినతి అందించిన వారిలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు,బండారు వీరబద్రం, సముద్రాల నాగయ్య,పుప్పాల రామారావు, రైతులు ఉన్నారు.

## గీత కార్మికుల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి...

### అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడాలి...
### ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, మండల అధ్యక్షులు రాయల వీరన్న

కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

గీత కార్మికుల న్యాయపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య,మండల అధ్యక్షులు రాయల వీరన్న సోమవారం కోరారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో గీత కార్మికులు వారిని కలిసి తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరగా వారు స్పందించి వడ్డెర సంక్షేమ సంఘం నుండి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికులకు సంపూర్ణ మద్దతును ప్రకటించి అండగా ఉంటామని అభయమిచ్చారు.సర్కార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టాలని అన్నారు.గీత కార్మికులు కూడా వడ్డెర సంక్షేమ సంఘానికి సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.తాము కూడా వడ్డెర సంక్షేమ సంఘానికి అండగా ఉంటామన్నారు.ఇరు



సంఘాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసులు, గీత కార్మికులు, గౌడ సంఘం పెద్దలు గంధసిరి పాపయ్య గౌడ్, నేల వెంకన్న గౌడ్, నీలం వీరభద్రం గౌడ్, పొన్నం సత్యం, మారగాని నాగేశ్వరరావు, జలగం దొర గయా, జగన్, రాజేష్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### శివరాత్రి పర్వదినానికి ముస్తాబైన శైవ క్షేత్రాలు





కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

శివరాత్రి పర్వదినం సందర్భంగా కామేపల్లి మండలంలో శివాలయాలు ముస్తాబైయ్యాయి.కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయాన్ని వివిధ రంగులతో,విద్యుత్ వెలుగులతో అలంకరించారు.పర్వదినం సందర్భంగా మంగళవారం నుండి ఉత్సవాలు గురువారం వరకు 3రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.మంగళవారం గణపతి పూజ, వాస్తు హోమం, చండీహోమం, నీరాజనం మంత్రపుష్పం, బుధవారం గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, స్వామి అమ్మవార్లాను పెళ్ళి కుమారుడు, పెళ్ళి కూతురు చేయటం, సాయంత్రం త్రిపుర సుందరి సహిత ఇష్టకామేశ్వరి స్వామి కళ్యాణం, మహా అన్నదానం, గురువారం పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వాహకులు గొట్టిపర్తి శివాజి తెలిపారు.ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

### రైతుల నుండి వడ్డీలను వసూలు చేయడం అమానుషం

#### బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య



కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

రైతుల నుండి వడ్డీలను కాంగ్రెస్ ప్రభుత్వం వసూలు చేయడం అమానుషమని బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు,జిల్లా నాయకులు మూడ్ కృష్ణప్రసాద్ నాయక్,మండల సమన్వయ కమిటి సభ్యులు చిప్పలపల్లి శ్రీనివాసరావు అన్నారు.కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.రైతుల రుణాలను మాఫీ చేయకపోగా బ్యాంక్ అధికారులు వడ్డీ వసూలు చేస్తుండటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదని హితువు పలికారు.వడ్డీ వసూలు చేసే ప్రయత్నం సత్వరమే మానుకోవాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా కొంత మంది రైతులకే అందించారే తప్ప అందరికీ పూర్తి స్ధాయిలో పంపిణీ చేయలేదన్నారు.ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు.రైతుల వద్ద వడ్డీలను వసూలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల నాయకులు అజ్మీర రాజు రాజు నాయక్, గుంపెనపల్లి అనంతరాములు, ఆదూరి ప్రసాద్,బత్తుల పుల్లయ్య,నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం) నందు ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు -2025 అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, అగ్నిప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అదేవిధంగా సాయంకాలం నిత్యపారాయణములతో పాటు హావనములు, మూలమంత్ర జపములు, మహామంత్రపుష్ప పఠనం, లఘుపూర్ణాహుతి, ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమాలను యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, పారాయణీకులు, పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం నిత్య హవనము, శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణములు, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు వివిధ పారాయణములు, పారాయణీకులు గావించారు.

# ముదిగొండ నాగేశ్వరరావుకు సీపీయం ఘననివాళి

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావు 9వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ముదిగొండ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జి.ఎస్. శంకర్రావు, బి బి జి తిలక్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు.సిపిఎం పార్టీని బలోపేతం చేయడమే అమర జీవి కామ్రేడ్ ముదిగొండ నాగేశ్వరరావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి. సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు డి. రాఘవయ్య, ఎస్. భూపేంద్ర, ఎస్. డి. ఫిరోజ్, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, మురళీకృష్ణ, జి రాధా, కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలి

**-జిల్లా టీజేఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మూలానాగిరెడ్డి**

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**



తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరామ్‌ని మంత్రివర్గంలోకి తీసుకొని మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను టీజేఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మూల నాగిరెడ్డి డిమాండ్ చేశారు . సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కోదండరాం ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు తెలంగాణలో అనేక ఉద్యమాలు అనేక పోరాటాల చేసిన వ్యక్తి మహనీయుడు కోదండరాం అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో వెనకడుగు వేయకుండా తెలంగాణ సాధించే వరకు అలుపెరగని పోరాటం చేసిన ఆయనకు మంత్రి పదవి ఇచ్చి సముచిత గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# క్రికెట్‌లో పాకిస్థాన్‌పై ఇండియా గెలుపుతో సంబురాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో ఆదివారం జరిగిన ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించడంతో దుమ్ముగూడెం మండలంలోని క్రికెట్ అభిమానులు సంబురాలు జరుపుకున్నారు. లక్ష్మీనగరం గ్రామంలోని యువకులు బాణాసంచా పేల్చి భారత జెండాను చేత పట్టుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుని సంబురాలు నిర్వహించారు. ఛాంపియన్ ట్రోఫీ భారత్ కైవసం చేసుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

హత్యాయత్నం కేసులో నిందితుడికి భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి వీ.శివనాయక్ ఆరు నెలల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించారు. వివరాలలోకొ వెళితే .. భద్రాచలం పట్టణంలోని మశీబ్ రెసిడెన్షియల్ ఆఫ్ ఎస్ఆర్ కాలనీకు చెందిన బుయ్యని వినోదు అనే వ్యక్తి భద్రాచలం పోలీస్ స్టేషన్ నందు దుమ్ముగూడెం మండలంలో సీతారాంపురం గ్రామానికి చెందిన జెట్టి చరణ్అనే వ్యక్తిపై ఫిర్యాదు చేయగా విచారించిన నాటి ఎస్సై మధుప్రసాద్ క్రైమ్ నెంబర్ 125/2023గా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసు నందు చార్జ్‌షీట్ కోర్టు నందు దాఖలు చేయగా విచారణ అనంతరం సోమవారం న్యాయమూర్తి వి.శివ నాయక్ తీర్పును వెలువరించారు. ముద్దాయి జెట్టి చరణ్‌కు సెక్షన్ 294 బి 326, 506 ఐపీసీలో హత్యయత్న ప్రయత్నం చేసినట్టు రుజువైన యెడల ఆరు నెలలు జైలు శిక్ష, రూ.1000ల జరిమానా విధించినట్లు తీర్పు విధించారు. ప్రాసిక్యూషన్ వైపు ఏపీపీ శ్రీనివాస్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ నరసింహారావు, పిసి నెంబర్ 3068 ఉన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సారపాక ,ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త:**

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు సారపాక తాళ్లగొమ్మూరు గ్రామా శివారులో అక్రమంగ నిల్వ ఉంచిన ఇసుకను ట్రాక్టర్ నెంబర్ ఏపీ37టీసీ4150లో లోడ్ చేసుకొని వెళ్తుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# గుత్తాను పరామర్శించిన తుమ్మల

**తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి అనంతరామయ్య దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటి చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మహాశివరాత్రి ఉత్సవాలు

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు గ్రామంలో వేంచేసియున్న శివ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం తెలిపారు. పసుపు కొట్టే కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలకొల్లు సుధాకర్ ప్రత్యేక పూజ కార్యక్రమం చేయించారు. నేడు ఉదయం 7 గంటల కు కళ్యాణ ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో పవిత్రమైన గోదావరి నది తీరమున జలాభిషేకం నిర్వహించనున్నామని తెలిపారు .సాయంత్రం 6:30 నుండి చిన్నారులచే సాంస్కృతిక నృత్య కార్యక్రమం జరుపబడునని అన్నారు. 26 వ తేదీ బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4.30గంటల నుండి అభిషేక కార్యక్రమం అనంతరం 9 గంటలకు రుద్రహోమం జరుపబడనని పేర్కొన్నారు సాయంత్రం 6 గంటల నుండి కోలాటం నృత్యాలు అనంతరం 7 గంటల నుండి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాత్రి 9 గంటల నుండి ఎదుర్కోలు కార్యక్రమం తదుపరి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.27వ తేదీ గురువారం ఉదయం వసంతోత్సవ సాయంత్రం4 గంటల నుండి కల్యాణోత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ కోలాట నృత్యాలతో గ్రామపురవీధుల నందు ఊరేగింపు నిర్వహిస్తారని ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం సోమవారం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# కరాటేలో ఆశ్రమ విద్యార్థినిల ప్రతిభ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో జరిగిన కరాటే పోటీల్లో దుమ్ముగూడెం మండలం కే.రేగుబల్లి 2 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ చాటారు. కొత్తగూడెంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదివారం ప్రారంభించిన ఈ కరాటే పోటీల్లో దుమ్ముగూడెం మండలం కే.రేగుబల్లి 2 విద్యార్థినిలు ప్రతిభ చాటుకున్నారు. కరాటే బ్లాక్‌బెల్ట్ మాస్టర్ టీ.వీరభద్రం కోచింగ్‌లో హెచ్‌ఎం భారతమ్మ, పీఈటీ జానకమ్మ సహాయ సహకారాలతో పలువురు విద్యార్థులు ప్రతిభ చాటి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. యు.అవంతి, జే.అనూష, జే.భవాని, అశ్విని, సింధు, వైష్ణవి, ఎస్.నివేద బంగారు పథకాలు సాధించగా, ఎస్.దీపిక, టీ.సునీత, ఎం.మౌనిక, కే.శాంతి, టీ.చైత్రలు సిల్వర్ మెడల్ సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థినిలను సోమవారం ఆశ్రమ పాఠశాలలో హెచ్.ఎం భారతమ్మ పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. స్వీయ రక్షణకు కరాటే చాలా ఉపయోగపడుతుందని, విద్యార్థినిలను కరాటేలే ప్రతిభ చాటేలా ట్రైనింగ్ ఇచ్చిన కరాటే మాస్టర్ వీరభద్రంను హెచ్.ఎం అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జర్న లిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-గ్రీవెన్స్‌డేలో జర్నలిస్టుల వినతి**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:

రాష్ట్రంలో జర్న లిస్టుల పరిస్థితులు దారుణంగా వున్నాయని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడ పెండింగ్ లో పెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలనీ, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలనీ, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలనీ, కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలనీ , ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలనీ, జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలనీ, ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ



తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందనీ, వెంటనే అర్హులైన జర్న లిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలనీ, ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్న లిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలనీ, రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలనీ. ఇందు కోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలనీ, అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలనీ వినతిపత్రం లో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో వెంకటేశ్వర్లు, రామిసెట్టి సైదయ్య, రాజేందర్, సుధాకర్ రావు , మధులిక తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ విజేతగా భద్రాద్రి జిల్లా బాలికల జట్టు

**- అభినందించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్**

**చీకటి కార్తీక్**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:

వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 34వ సబ్ జూనియర్ అంతర్రాష్ట్ర బాలబాలికల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు సత్తా చాటింది. కాగా బాలికల జట్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ అభినందించారు. వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటేలా చేసేందుకు కృషి చేస్తున్నామని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులకు సింథటిక్ మ్యాట్ తో కూడిన కబడ్డీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో భవిష్యత్ లో మంచి హోదాతో కూడిన ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, జాతీయ స్థాయిలో రాణించి భద్రాద్రి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ భద్రాద్రి జిల్లా సెక్రటరీ కె స్వాతిముత్యం, ట్రెజరర్ నరేష్, కోచ్ సిహెచ్ రాంబాబు, వెంకట్, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కుంచం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ టెంపుల్‌లో దుర్గామల్లేశ్వర స్వామి పంచాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ నెల 24వ తేదీ సోమవారం నుండి 28వ తేదీ శుక్రవారం వరకు 5 రోజులు జరుగుచున్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామివారి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవములు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు సోమవారం రోజు ఉదయం దుర్గామల్లేశ్వర స్వామివారిని పెండ్లి కుమారునిగా, శ్రీ గంగాదేవి, స్వర్ణదుర్గ అమ్మవార్లను పెండ్లికుమార్తెలుగా అలంకరించుట, పసుపు కొట్టుట, తలంబ్రాలు కలుపుట, తీర్థ ప్రసాద వినియోగము జరిగినవి.సాయంత్రం విఘ్నేశ్వర పూజ, రక్షాబంధనము, దీక్షారాధన, అంకురార్పణము, ధ్వజారోహణము, బలిహరణ, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము జరుగును.ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో, అర్చక, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇకనైనా మా సమస్యను పరిష్కరించండి...

**- నాలుగోసారి గ్రీవెన్స్‌లో ధరఖాస్తు చేసుకున్న వార్డు ప్రజలు**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:

ఆక్రమణకు గురైన డ్రైనేజీ పునరుద్ధరణ కోసం గ్రీవెన్స్‌లో నాల్గవ సారి ఫిర్యాదు చేస్తున్నామని, ఇకనైనా తమ సమస్యకు పరిష్కారం చూపాలని, న్యాయం చేయాలని రామవరం ఏడో వార్డు 7నంబర్ బజార్ బస్తీ వాసులు వేడుకున్నారు. మా వీధిలో రెండు వైపులా కాలువలు మంజూరు అయ్యాయని, ఒక వైపు పూర్తి అయిందని, రెండవ వైపు నిరనఇమంచేందుకు కాలువ త్వారు కానీ నిర్మాణం చేయలదని, ఆక్రమణ జరిగిన చోట వదిలేసి పక్క నుంచి కాలువ తర్వారని, ఇలా తవ్వడం వల్ల వీధి చాలా చిన్నగా అవుతుందని, అత్యవసరం అయితేఅంబులెన్స్, ఫైర్ ఇంజన్ రావడం కూడా కష్టమే అన్నారు. కాలువ తవ్వి రెండు నెలలు అవుతునాన ఈ విషయంపై పలు మార్లు మున్సిపల్ కమిషనర్, డీఈ, టీపీవోలకు విన్నవించామని, ఆక్రమణ దారునికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వెంటనే కలెక్టర్ స్పందించి మా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



# డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:

డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా లైసెన్సులు లేని వారికి రవాణా శాఖ అధికారులతో సమన్వయం పాటిస్తూ లైసెన్సులు తీసుకునే విధంగా చర్యలు చేపడుతున్న కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులుజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ రెహమాన్ సూచనలతో సోమవారం నుండి కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగానే ఈ రోజు లైసెన్సులు లేకుండా ఆటోలను నడుపుతున్న రామవరం, సూపర్ బజార్, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ అడ్డాలకు చెందిన ఐదు గురు డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో లెర్నింగ్ లైసెన్స్‌లను ఇప్పించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్సులు పొందడానికి అర్హతలు కలిగి ఉండి లైసెన్సులు తీసుకోకుండా వాహనాలు నడిపే వారిపై గౌరవ ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కుల గణనలో మున్నూరుకాపులకు అన్యాయం ..

**- బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన లో మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని ఆ సంఘం జిల్లా నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు.. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన గ్రీవెన్స్ లో ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించి సమస్యను వివరించారు..అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి కులగణ నసర్వేను మళ్ళీ తిరిగి రీ సర్వే చేసి మున్నూరు కాపుల జనాభా ఎంత ఉన్నదో తెలియజేయాలనీ , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. గతంలో 2014వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం చేసినటువంటి సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా 28 లక్షల మంది అని తేల్చగా 2024 వ సంవత్సరంలో ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం చేపట్టిన కులగణనలో 13 లక్షల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నట్లుగా చెబుతున్నది. ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో మున్నూరు కాపు జనాభా పెరగకపోగా 15 లక్షల మంది మున్నూరు కాపులు ఏమైపోయారో సర్వే చేసినటువంటి ఈ ప్రభుత్వం చెప్పాలని , ప్రస్తుతం జరిగినటువంటి కులగణన చేసినటువంటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి 2014 వ సంవత్సరంలోనే 51 శాతం ఉన్నటువంటి బీసీ జనాభాను ఇప్పుడు 2024లో 46 శాతానికి తగ్గించి చూపించారు. ఇదంతా చూస్తుంటే ఇప్పుడు జరిగినటువంటి సర్వే అంతా బోగస్ గా ఉన్నదని, కాబట్టి ప్రభుత్వం తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పారదర్శకంగా కులగణనను చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతా నాగరాజు, తోట మల్లేశ్వరరావు, బద్ది కిషోర్, గంధం నాగేశ్వరావు, బాలినేని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మధుమేహం రక్తపోటు, క్యాన్సర్ కట్టడే లక్ష్యం

**- మార్చి 31లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి**

**- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:



చాపకింద నీరులా వ్యాపిస్తున్న మధుమేహం రక్తపోటు, క్యాన్సర్ లాంటి అసాంక్రమిక వ్యాధులను కట్టడి చేయడమే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య అధికారులు, సుపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా భాస్కర్ నాయక్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి 30 ఏళ్లు దాటిన వారిని అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని ,31 మార్చి 2025లోపు సర్వే ను 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కార్యక్త ఇంటింటికీ వెళ్లి 30సం.పై బడిన వారినీ గుర్తించి వారికి మధుమేహం, రక్తపోటు, మూడు రకాల క్యాన్సర్ లకు సంభందించిన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన రోగులను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానీ ఆయుష్మాణ్ సెంటర్‌లలో కానీ ,అర్బన్ హెల్త్ పి.హెచ్.సి లలో వైద్యం అందించేందుకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో పీఓ ఎన్.సి.డి డాక్టర్ మధువరన్ ,ఎన్.సి.డి డబ్ల్యూ హెచ్.ఓ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, హరి, శ్రీకాంత్ పిహెచ్‌సి పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో మార్చి 23న ఆరోగ్య మహాసభలు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రకృతి – ఆరోగ్య మహాసభలను నిర్వహించాలని ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు నిర్ణయించారు. వచ్చే నెల మార్చి 23వ తేదీన ఆరోగ్య మహాసభలను ఘనంగా నిర్వహించాలని సోమవారం సాయంత్రం ఎస్సిబి నగర్‌లోని స్వర్ణ భారతి పాఠశాల లో సమావేశమైన కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు మొక్కల వెంకటయ్య, గౌరవ సలహాదారు సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్‌లు మాట్లాడుతూ.. ఆశ్రమం ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా యోగ మహాసభలు, మిల్లెట్స్ ఫెస్టివల్, మిల్లెట్స్ తో వంద రకాల వంటకాలు, ఔషధ మొక్కల ప్రదర్శన, కరోనా పై అవగాహన సదస్సు, డాక్టర్స్ మీట్, యోగ ప్రకృతి వైద్యం తదితర అంశాల పై సభలను ప్రతి సంవత్సరం విజయవంతంగా జరుపుకుంటూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ ప్రకృతి కవి, సామాజికవేత్త జయరాజు నేతృత్వంలో జరుగనున్న ఈ సభలలో ఆయా రంగాలలో నిష్ణాతులైన ప్రముఖ వైద్యులు, సామాజికవేత్తలు, మానసిక వైద్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, యోగా గురువులు, ప్రకృతి తత్వవేత్తలు పాల్గొని శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యంలపై ప్రసంగించనున్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు, స్వర్ణ భారతి పాఠశాల కరస్పాండెంట్ శైలజ, పిల్లలమర్రి వరప్రసాద్, బిక్కు లాల్, దయాసాగర్, బంగారి శంకర్, కే. రమేష్ బాబు, సబ్బన రాజేష్, యాకస్వామిలు పాల్గొన్నారు.



## కొత్వాలకు ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ సభ్యులు

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో జరిగే పూజల్లో పాల్గొనాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను కమిటీసభ్యులు ఆహ్వానించారు. ఈ నెల 26, 27 తేదీల్లో మహాశివరాత్రి సందర్భంగా బొల్లోరిగూడెంలోని శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరపనున్నామని, దానిలో పాల్గొనవలసిందిగా, ఈ నెల 26 తేదీన ఉదయం రుద్రాభిషేకాలు, రాత్రి శివపార్వతుల కళ్యాణం, 27 తేదీన అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, సభ్యులు శనగా రామచందర్, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, ముడిక శ్రీనివాసరావు, అరుణ్ స్వామి, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కులకోసం దళితులు ఏకం కావాలి...

**- దళితుల సంక్షేమానికి సరిపడా నిధులు కేటాయించాలి**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**




ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాలు ఏకం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) జిల్లా మహాసభకు కూనంనేని ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... దళితుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించడంతోపాటు దళితులపై దేశవ్యాప్తంగా నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత దళిత సంక్షేమానికి నిధుల కోత విధించడంతోపాటు దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ భద్రత, దళితుల భద్రత, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. దీర్ఘకాలిక సామాజిక ఉద్యమం ద్వారానే దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను సాధించుకోగలుగుతామని తెలిపారు. దళిత కుటుంబాలు పరిమిత విద్య ద్వారా కొన్ని ఉద్యోగాలను పొందగలుగుతుండగా, ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం ప్రైవేటీకరించడం ద్వారా ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్ పాషా, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. ఏసురత్నం, మరుపాక అనిల్ కుమార్, రైతు సంఘాల జిల్లా కార్యదర్శి, ముత్యాల విశ్వనాథం, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, బండి నాగేశ్వరరావు, కె రత్నకుమారి, పేరాల శీను, చెన్నయ్య, మామిడాల ధనలక్ష్మీ, జకరయ్య, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## దాడికి కారణమైన అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ములకలపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం యాకన్నగూడెంకు చెందిన కొమరం సమ్మయ్య అనే ఆదివాసీపై విచక్షణా రహితంగా దాడిచేసిన అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ్మయ్యను చర్లం రేంజ్ పరిధిలోని అటవీ అధికారులు దాడిచేసి తీవ్రంగా కొట్టడం వలన పక్కటెముకలు విరిగిపోయి లేవలేని స్థితిలో ఉన్నారని ఆదివాసీలపై అధికారులు ఇంతపాశవికంగా దాడి చేయడం సరైంది కాదన్నారు. ఒకవేళ తప్పుచేసి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కాని చట్టాన్ని చేతిలో తీసుకునే అధికారం వాళ్ళకు లేదన్నారు. దాడికి పాల్పడిన అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని, సమ్మయ్యకు ప్రభుత్వమే వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.




## కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం

**- తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్**

**పాల్వంచ, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**



2024వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించినటువంటి కులగణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ యొక్క సర్వేను తిరిగి మళ్లీ రీ సర్వే చేయాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన కులం మున్నూరు కాపులదని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 వ సంవత్సరంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా సంఖ్య 28 లక్షలు అని తేల్చగా ఇప్పుడు 2024 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో 13 లక్షల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నట్లుగా ఎలా చెప్పున్నారని ఈ పది సంవత్సరాల కాలంలో మున్నూరు కాపు జనాభా పెరగకపోగా 15 లక్షల మంది మున్నూరు కాపులు ఏమైపోయారో ఆ యొక్క లెక్కలు చెప్పాలని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. ఇప్పుడు కులగణన చేసినటువంటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కావాలనే తెలంగాణ రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గమైనటువంటి మున్నూరు కాపుల జనాభాను తగ్గించి చూపించారని, ఈ యొక్క అధికారుల నిర్లక్ష్యం వలన తెలంగాణ రాష్ట్రంలో 2014 వ సంవత్సరంలో బీసీ జనాభా 51 శాతం ఉండగా ప్రస్తుతం 46 శాతం మాత్రమే ఉన్నట్లుగా తగ్గించి చూపించారని ఇదంతా చూస్తుంటే కావాలనే బీసీల పట్ల నిర్లక్ష్యంగా, బోగస్ సర్వే చేసినట్లు తెలుస్తుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇప్పుడు నిర్వహించినటువంటి కులగణన సర్వేను రద్దుచేసి తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పారదర్శకంగా కులగణన సర్వేను చేయాలని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో చెప్పినట్లుగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేస్తూ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు చింతా నాగరాజు, సాదం రామకృష్ణ, తోట మల్లేశ్వర రావు, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, గంధం నరసింహారావు, బాలినేని సత్తిబాబు, సమ్మెట వెంకట అప్పారావు, మేడిశెట్టి సాంబశివరావు, అడపా శ్రీనివాసరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, బాదర్ల జోషి, రాంశెట్టి లక్ష్మణ్, గంధం సతీష్, పాటి భద్రం, జ్యోతుల రమేష్ , సుంకర రంగారావు, భోగి లక్ష్మయ్య, బాలినేని వీరయ్య, బాలినేని సత్యం, జమ్ముల శివ, సత్యాల పెద్దయ్య, ధర్మపురి ప్రసాద్, అన్నం ప్రభాకర్, దేశెట్టి కృష్ణ, బండారి సుధాకర్, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి, మద్దిరాల అశోక్, వేమా రాంబాబు, లక్ష్మీనారాయణ, బాలినేని లచ్చు, పుప్పాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రుణాల జప్తు పేరిట రైతులపై ఒత్తిడి చేస్తే సహించేది లేదు

**ములకలపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

రైతు రుణాల జప్తుల పేరిట రైతుల ఇండ్లలో దాడులకు పాల్పడితే సహించేది లేదని తెలంగాణ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల ఇళ్ళల్లోకి చొరబడి ఇండ్లలో ఉన్న సామాన్లు, టివిలు, పరుపులు తదితర సామగ్రిని అక్రమంగా తీసుకొచ్చిన డిసిసిబి బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను డిసిసిబి బ్యాంక్ మేనేజర్ మానసికంగా ఒత్తిడిచేస్తే ప్రతిఘటన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు రుణాల జప్తు పేరుతో మైకు ప్రచారం చేస్తూ రైతులను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్న బ్యాంక్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను వేధింపులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోమని రైతులను పెద్దఎత్తున సమీకరించి పోరాటం చేస్తామన్నారు. ఇప్పటివరకూ రైతుల వద్దనుండి తీసుకు వెళ్ళిన సామ గ్రిని తిరిగి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, వర్షా శ్రీరాములు, గోపగాని లక్ష్మి నరసయ్య, గొగ్గల ఆదినారాయణ, సోయం కృష్ణ, భూక్యా శ్రీదేవి, గద్దం వెంకటేశ్వర్లు, శనగాని వినోద్, కొర్స వెంకటేశ్వర్లు, పింకే భద్రం, మోటా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రికి ముస్తాబైన మృత్యుంజయ స్వామి ఆలయం

**-ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అధికారులు**

**-మార్చి I వరకు కొనసాగుతున్న తిరునాళ్లు**

**మధిర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

మధిరలో వేంచేసి ఉన్న మహిమాన్విత గంగా పార్వతి సమేత మృత్యుంజయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. 25 మంగళవారం ఉదయం నుండి ఉత్సవాల ప్రారంభ సూచికగా ఆలయంలో మామిడి తోరణాలను కట్టడం స్వామి అమ్మవార్లను పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తెగా చేసి కళ్యాణానికి ముస్తాబు చేయనున్నారు. సాయంత్రం నిర్వహించనున్న అంకురారోహణ , ద్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట నుండి స్వామివారికి లింగోద్భవ సమయంలో మహా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు, ప్రత్యేక రుద్రాభిషేకాలు హోమాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఇఓ కొత్తూరు జగన్మోహన్రావు తెలిపారు. 26 న బుధవారం రాత్రి 12 గంటలకు మృత్యుంజయ స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈనెల 27 గురువారం నుండి మార్చి 1 శనివారం వరకు చేపట్టనున్నట్లు. భక్తుల కు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 25 నుండి మార్చి1 వరకు ఆలయ పరిసరాల్లో తిరుణాలను నిర్వహించనున్నామన్నారు.

అధికారుల పర్యవేక్షణలో ఉత్సవాలు:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న ఉత్సవాలను తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, సీఐ డీ మధు, విద్యుత్ శాఖ డీ ఇ అనురాధ, వైద్యాధికారి పృధ్వి నాయక్, అగ్నిమాపక శాఖ అధికారి తో కూడిన సమన్వయ కమిటీ పర్యవేక్షణలో ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాల్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తాగునీటి ఏర్పాట్లను, శానిటేషన్ చర్యలను చేపట్టారు. మడుపల్లి మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వైరా ఏరు మధ్యలో రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు స్నానాలను చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టారు. మధిరలో ఉన్న మృత్యుంజయ స్వామి ఆలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కావడం జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేకమైన బందోబస్తు చర్యలను చేపట్టినట్లు వైరా ఏసిపి రహమాన్ తెలిపారు. ప్రత్యేకమైన అవుట్ పోస్టు తో పాటు తోపాటు సీసీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మధిర సీఐ, మధిర పట్టణ పిఎస్ ఎస్హెచ్ఓ ట్రైని ఐపీఎస్ రిత్విక్ సాయి నేతృత్వంలో పర్యవేక్షించనున్నట్లు ఆయన తెలిపారు. సంబరాలకు ఎన్నికల కోడ్ అడ్డంకి: శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి ఆలయ ధర్మకర్తల కమిటీని ఏర్పాటు చేయడం తో పాటు ప్రతి ఏడది నిర్వహించే ఎడ్ల పందాలు గొర్రె పొట్టేలు పందాల నిర్వహణకు ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. దీంతో సాదాసీదాగా ఏడాది ఉత్సవాలు జరగనున్నాయి.








# పంటకు సరిపోను సాగర్ జలాలు అందజేయాలి: చింతలచెరువు

**బోనకల్. ప్రభాతవార్త :**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా బోనకల్ సాగర్ కెనాల్ నుండి నారాయణపురం మైనర్ ద్వారా నారాయణపురం గ్రామ పరిసర ప్రాంత రైతులు తమ భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. ఎన్ఎస్పి అధికారులు వారబంది పెట్టుటవలన చివర ఉన్న మొక్కజొన్న పంటకు నీరు అందడం లేదని కావున ఎన్ఎస్పి అధికారులు వెంటనే స్పందించి వారబంధి ఎత్తివేసి చివరి అంతవరకు సాగునీరు అందించాలని ఎస్బిఐ సమీపంలోని జగ్గయ్యపేట వైరా ప్రధాన రహదారిపై రైతులు రోడ్డుపై కూర్చొని నిరసన తెలియజేశారు. ఎన్ ఎస్ పి అధికారులు స్పందించి రైతులు నిర్వహిస్తున్న ధర్నా వద్దకు వచ్చి నారాయణపురం గ్రామ పరిసర ప్రాంత చివరి పంట పొలాలకు సాగర్ నీళ్లు ఇబ్బందులేకుండా వదులుతామని హామీ ఇచ్చిన పిమ్మట రైతులు ధర్నాను ఉపసంహరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘంనాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, కూచిపూడి మురళి, కోట నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, గిరిజన సంఘం నాయకులు గుగులోతు నరేష్, నారాయణపురం గ్రామ రైతులు మొండితోక వెంకటరత్నం, కొత్త నాగేశ్వరావు, మన్నేపల్లి వెంకటేశ్వరరావు, నల్లపనేని దైవ దినం, గించుపల్లి గోపాలకృష్ణ, గూడెల్లి లక్ష్మణరావు, ముప్పారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని మరియు కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

**బోనకల్. ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో గల జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఈ నెల 27న జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని రూట్ ఆఫీసర్ తో కలిసి మండల తహసీల్దార్ తనిఖీ చేశారు అంతేకాకుండా మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ రెసిడెన్షియల్ స్కూలును మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తో కలిసి తాసిల్దార్ హాస్టల్లో వినియోగిస్తున్న నిత్యవసరాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ కస్తూరిబా పాఠశాల ఇన్చార్జ్ మొదలగు వారు పాల్గొన్నారు



# ఇంటర్ లింకింగ్ విద్యుత్తు లైన్ ప్రారంభం

**మధిర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మధిర నియోజవర్గ పరిధిలో మధిర, బోనకల్ మండల ప్రజలకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు సంబంధించి ఇంటర్ లింకింగ్ లైన్ ను సోమవారం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో బోనకల్ మండలంలోని మోటమర్రి టాపింగ్ నుండి సిరిపురం సబ్ స్టేషన్ వరకు రెండున్నర కిలోమీటర్ల మేర రూ.25 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్స్ నిర్మాణం పూర్తి చేసి విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ ఇ ఏ. సురేంద్ర ప్రారంభించారు. దీనితో బోనకల్, మధిర మండల ప్రజలకు మధిర 132కెవి సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పటికీ పెద్దగోపతి నుండి ప్రత్యక్షంగా బోనకల్లు మీదుగా సిరిపురం వరకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా చేసే అవకాశం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ, మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైథిలి మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# పశుగణాభివృద్ధి సంస్థ మెగా వైద్య శిబిరం విజయవంతం

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ వైరా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరం విజయవంతమైంది. ఈ పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి అన్వేష్ ప్రారంభించారు. పశువుల గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. మేలు జాతి దూడల ప్రదర్శనతో పాటు వాటికి నట్టల నివారణ మందులు తాగించారు. అధిక దిగుబడి పొందుతున్న పాల ఉత్పత్తిదారులకు ఉచిత మినరల్ మిక్చర్, కాల్షియం టానిక్ లు పంపిణీ చేశారు. పాల పోటీలు, దూడల ప్రదర్శనలో పాల్గొన్న రైతులకు బహుమతులను అందజేశారు. ఈ పశు వైద్య శిబిరంలో పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ మోతుకూరు వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ ఎన్ వెంకటరమణ, జి నాగేంద్ర కుమార్, రవికృష్ణ, బంధం త్రివేణి, నాగుల్ మీరా, వాసు, నాగేశ్వరరావు, ప్రవీణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ పరిపాలనకు అలుగుబెల్లి ఆదర్శం..

**-అవకాశవాద ,అవినీతిపరులు పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-నర్సిరెడ్డి కృషి వలన ఎన్నో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమయ్యాయి**

**-నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు**

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 24 :**

నీతి నిజాయితీ పరిపాలనకు అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆదర్శమని, రాజకీయ అవకాశవాద అభ్యర్థులు, అవినీతిపరులు పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని టీఎస్ యుటిఎఫ్ టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తేజ వెంగళరావు తెలిపారు .. ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ ఖమ్మంనల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధికంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. సోమవారం నాగులవంచలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని,వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు . తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని తెలియజేశారు. మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివి లకు నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, రెండేళ్ళుగా ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను, రిటైరైన ఉద్యోగుల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి నెల్లూరి.వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి.శ్రీనివాసరావు, యు.నాగేశ్వరరావు, వలపర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తాం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త ::



గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే ఆదివాసి గిరిజనులు వారికి సంబంధించిన అన్ని గుర్తింపు పత్రాలు పొందుపరచి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి,తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ, ప్రతి గిరిజన కుటుంబాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూసమస్యలు,కిరాణాషాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, ట్రై కార్ ద్వారా లభించే సబ్సిడీ రుణాల కొరకు, కరెంటు, బోరు మోటారు ఇప్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు ,గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు మరియు తమ పంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించడం కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అశ్వరావుపేట మండలంకు చెందిన గ్రామస్తులు కరెంటు బోరు మోటారు ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలంకు చెందిన గ్రామస్తులు ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలు ఇప్పించుట కొరకు, పినపాక మండలం కు చెందిన సాంబయ్య పోడు భూములలో కరెంటు సౌకర్యం ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలంకు చెందిన వినీల నర్సింగ్ కళాశాలలో సీటు ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం మూక మామిడి గ్రామానికి చెందిన నానయ్య ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో కాంట్రాక్టు పనులు ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం రెడ్డియాలపాడు గ్రామానికి శ్రీవిద్య పై చదువులకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, అశ్వాపురం మండలం చెందిన గ్రామస్తులు సోలార్ విద్యుత్ ద్వారా పంట పొలాలలో కనెక్షన్ ఇప్పించుట కొరకు, చర్ల మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన పడిదయ్య కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో దాదాపు 250 కి పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా వారి దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు,ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి మనిధర్,మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు,డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీరాయణ, ఏపీవో పవర్ వేణు,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ , హెచ్ ఇ ఓ లింగ నాయక్, డి ఎం జీసీసీ విభాగం భార్గవి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జర్ రాజేశ్వరి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాటుడు.. నరుకుడు

కరెంట్ తీగల కింద మొక్కలు పెంపకం..

**చెట్లుగా పెరిగి తీగలకు తాకడంతో తొలగిస్తున్న వైనం.**

**ఏటా జరిగే ప్రక్రియ ఇదీ! ..**

**అధికారుల్లో కొరవడిన ముందుచూపు**

**ఎడా పెడా  నాటడమే వారి లక్ష్యంగా కనిపిస్తున్న వైనం.**

కరకగూడెం, ప్రభాత వార్త:

అధికారుల్లో ముందుచూపు కొరవడింది. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం పూర్తి చేసేందుకు ఎడాపెడా మొక్కలు నాటేస్తున్నారు. కొన్ని చోట్ల రోడ్డుకిరువైపుల మొక్కలు నాటుతున్నారు. కానీ అవి పెరిగి చెట్లవుతున్న క్రమంలో కరెంట్ తీగలకు తాకుతున్నాయని పెంచిన చెట్లను నరికేస్తున్నారు. కరకగూడెం మండలంలో ప్రతి ఏటా ఈ తంతు జరుగుతుండడం అధికారులను నవ్వులపాలు చేస్తున్నది. అంచెలంచెలుగా అడవులు, మైదాన ప్రాంతాల్లోని చెట్లు అంతమవుతుందడంతో మానవ మనుగడకు ముప్పు వాటిల్లకుండా ఉండేందుకుగాను ప్రభుత్వాలు ప్రతి ఏటా వర్షాకాలం సీజన్ మొక్కలు నాటే ప్రక్రియను చేపట్టాయి. ఇందులో భాగంగా హరితహారం, వనమహోత్సవం పేర జిల్లాలకు మండలాలకు మొక్కల పెంపరం పై లక్ష్యాలను నిర్దేశించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరితహారం కింద అధికారులు ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా మొక్కలు నాటగా, వాటి సంరక్షణ లేక, నీళ్ల లేక కొన్ని చోట్ల మొక్కలు ఎండిపోయాయి. మరికొన్ని చోట్ల మొక్కలు దక్కలేదు. అయితే కొన్ని చోట్ల మొక్కలు దక్కినా, అవి పెరగడంతో కరెంట్ తీగలకు తగులుతున్నాయని ఏపుగా పెరిగిన చెట్లను నరికేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడ్డట్లు అవుతుంది.మండలంలోని 16 పంచాయతీలలో హరితహారం కింద గతంలో మొక్కలు నాటగా, అవి చెట్లుగా ఎదగడంతో కరెంట్ తీగలకు తగులుతున్నాయని నరికేస్తున్నారు.ముందుచూపుతో మొక్కలు దక్కే ప్రాంతాలను ఎంచుకుని, ఆయా ప్రాంతాల్లో ఎలాంటి మొక్కలు నాటాలి,ఆ స్థలాలకు అనుగుణంగా మొక్కలు నాటాల్సి ఉండగా, అధికారులు అవేమి పట్టించు కోకుండా మొక్కలు నాటి, ఫోటోలకు ఫోజులిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోను వనమహోత్సవం పేర మొక్కలు నాటుతున్నారు. ఈ సారైనా అధికారులు అనువైనా ప్రదేశాల్లో నాటుతున్నారా.? లేదా.?వేచి చూడాలి మరి.



# ఐఐఐటీలో సీటు సంపాదించిన విద్యార్థినికి ఐటిడిఏ పీవో ఆర్థికసహాయం

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐఐటీలో సీటు రాగానే అంతటితో చదువు ఆపకుండా మంచివారితో స్నేహం చేసుకొని అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి జీవితంలో స్థిరపడినప్పుడే చదివిన చదువుకి సార్థకత లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో కుసుమంచి మండలం గోరీల పాడు తండా గ్రామానికి చెందిన తేజ వత్ సింధు గురుకులం కళాశాల భద్రాచలంలో ఎంపీసీ వరకు చదివి ఐఐటీలో 236 ర్యాంకు సాధించి తిరుపతిలో బీటెక్ చేయడానికి సీట్ సంపాదించిందని ఆయన అన్నారు. మొదటి సంవత్సరం ఐఐటి చదవడానికి ప్రోత్సాహంగా రూ.50 వేల రూపాయలు చెక్కు ఆమె తల్లిదండ్రులకు అందించడం జరిగిందని అన్నారు. చెక్కు బాలిక తల్లిదండ్రులకు అందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువుపట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వేసులుబాటు చేసుకోవడానికి ఆన్లైన్లో ప్రైవేటుగా క్లాసులు నిర్వహించుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు బాలిక తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపు కై కృత్రిమ మేధ పనిచేస్తుంది

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

బూర్గంపహాడ్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కృత్రిమ మేధ ఆధారిత సామర్థ్యాల మెరుగుదల అనే కార్యక్రమం ద్వారా పిల్లలలో అభ్యసన సామర్థ్యాల సాధన సులభతరం అవుతుందని, దీని ద్వారా పిల్లలు అభ్యసనంలో చేసే తప్పులను తెలుసుకోవటం, వాటిని సరిదిద్దటం సులభంగా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ అన్నారు. "కృత్రిమ మేధ ఆధారిత అభ్యసన సామర్థ్యాల మెరుగుదల" అనే కార్యక్రమాన్ని బూర్గంపహాడ్ మండలంలోని ఐదు పాఠశాలల్లో, భద్రాచలం మండలంలోని ఒక పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలకు ఇంటివద్ద చదువుకునే వాతావరణం కల్పిస్తే పిల్లలు అద్భుత ఫలితాలు సాధిస్తారని, "కృత్రిమ మేధ ఆధారిత అభ్యసన సామర్థ్యాల మెరుగుదల" అనే కార్యక్రమం పిల్లలు నేర్చుకోవడంలో ఎంతో సహాయకారిగా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రయోగాత్మకంగా ఆరు పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని, దీనిని క్రమం తప్పకుండా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాడుతూ పిల్లలకు సామర్థ్యాలు పెంపొందించాలని సూచించారు. దీనికై తల్లిదండ్రులు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తూ పిల్లల్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, ఎంపీడీవో జమలారెడ్డి ,తాసిల్దార్ ముజాహిద్  మండల విద్యాశాఖ అధికారి యదు సింహారాజు , ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బీరు సీసాలో ప్రెజర్ ఐఈడీ అమర్చిన మావోయిస్టులు

**-చాకచక్యంగా వ్యవహరించిన జవాన్లు**

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన భద్రతా బలగాల క్యాంప్ అయిన పీడియా - ముతవెండి మధ్య రహదారికి 100 మీటర్ల దూరంలో భద్రతా బలగాలను మట్టుపెట్టాలానే ఉద్దేశ్యంతో మావోయిస్టులు బీరు బాటిల్లో అమర్చిన ఐఈడీని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు.కెరిపు 85, 199వ కార్ప్స్ బృందం ఆర్ఓపీ మరియు మందుపాతర నిర్మూలన డ్యూటీపై పీడియా క్యాంప్ నుండి సర్చ్ ఆపరేషన్ కి వెళుతుండగా పీడియా క్యాంప్కు 2 కి.మీ దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో,100 మీటర్ల దూరంలో, చదును చేయని రహదారిలో, బీర్ బాటిల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీని స్వాధీనం చేసుకొని చాకచక్యంగా వ్యవహరించి నిర్వీర్యం చేశాయి.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**అదన కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మ జిల్లా కమిటీ వినతి**

**జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

**ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉంది**

**అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం ,ఫిబ్రవరి 24, ప్రభాత వార్త:

జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని, దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఇండ్ల స్థలాల



విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలని కోరారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా గ్రీవెన్స్ కు ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించక పోవడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, నాగుల్ మీరా, నాయకులు పారుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య, చేబ్రోలు నారాయణ, జర్నలిస్టులు ఎస్ కే సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్, వేలాద్రి, ఎల్. వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు, పడిశాల మధుసూదన్ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఖమ్మం జిల్లా

**ముందస్తు జాగ్రత్త చర్యలకు సహకారం**

**రంజాన్ దీక్షల్ని శాంతియుతంగా జరుపుకోవాలి**

**జిల్లాపోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

**మసీదు ముస్లిం మదపెద్దలతో ముఖాముఖి**

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా మతసామరస్యానికి ప్రతీకని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆకాంక్షించారు, సోమవారం సాయంత్రం మసీదు ఇన్చార్జులు ముస్లిం మదపెద్దలతో ముఖాముఖి సమీక్షించారు, మార్చి రెండో తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలో పురస్కరించుకొని కమిషనర్ కార్యాలయంలో ముందస్తుగా అవగాహన సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు, సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకోవాలని పేర్కొన్నారు, జిల్లాలో మంచి సాంప్రదాయం కొనసాగిస్తున్న తరుణంలో ఇదే స్ఫూర్తితో రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఆయా ప్రాంతాల్లో చోరీలు జరక్కుండా సిసిఎస్ పోలీసులు ఈ విటీజింగ్ పై షీ టీం బృందాలు అందుబాటులో ఉండాలన్నారు, అనంతరం మీద మత పెద్దలు వారి అభిప్రాయాలను వెల్లడించిన ప్రకారం పోలీస్ శాఖ నుండి ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తామని కమిషనర్ భరోసా ఇచ్చారు, ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ జి ప్రసాదరావు నగర ఏ సి పి ఎస్ వి రమణమూర్తి వన్ టౌన్ సిఐ వడ్డే ఉదయ్ కుమార్ ఎస్సై మహమ్మద్ మోలానా తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు మార్గదర్శకాలు విడుదల

**ఐదు రూట్లుగా విభజన పార్కింగ్ ప్రదేశాలు**

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వ దినం సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు సోమవారం మార్గదర్శ కాలు విడుదలచేశారు, ఈనెల 26వ తేదీనుండి జాతర జరుగుతున్న ప్రాంతాలను ఐదు రూట్లుగా విభజించి పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు, వాటి వివరాలను పోలీస్ కమిషనర్ పత్రికలకు వెల్లడించారు, పోలీస్ కమిషనరేట్ పరిధిలోని తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సూచనలు చేశారు, ఖమ్మం నగరం నుండి వచ్చే వాహనాలకు వయ దానవాయిగూడెం రామన్నపేట కామంచికల్ మీదుగా మళ్లీ ఇస్తారు, అక్కడ నుండి కామంచికల్ మున్నేరు వాగు వంతెన రహదారి ఇరువైపులా సూచించిన పార్కింగ్ లో ఆర్టీసీ బస్సులు మినహా చుచక్ర వాహనాలు కార్లు ఆటోలు పార్కింగ్ చేసుకోవచ్చు ను, ట్రాక్టర్లు లారీలు కామంచికల్ పార్టీ వారి గూడెం నుండి జాన్ బా తండా వెళ్లే దారిలో వెళ్లి కామంచికల్ బుజ్జి దగ్గర పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలుపుదల చేయాల్సి ఉంటుంది, పాపటపల్లి డోర్నకల్ మీదుగా వచ్చు వాహనాలు కామంచికలు గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామాయిల్ తోట నందు పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలుపు కోవచ్చును, మద్దివారిగూడెం నుండి మంగళ గూడెం వైపు నుండి వచ్చే వాహనాలకు తీర్థాల గ్రామ ప్రజలను వాహనాలకు పార్కింగ్ సదు పాయం కల్పించారు, కురవి ములకలపల్లి వైపు నుండి తీర్థాల జాతరకు వస్తున్న భక్తులకు వాహ నాలు ఆటోలు ట్రాక్టర్లు పాలెం గుండాల తండాల మీదుగా తీర్థాలకు చేరుకోవాల్సి ఉంటుంది, ఖమ్మం రూరల్ నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు కార్లు వయా పల్లెగూడెం గొల్లపాడు మీదుగా ఆకేరు బ్రిడ్జి వరకు వెసులుబాటు కల్పిస్తూ నిర్ణయించారు, ఈ నిబంధనలు రూట్ మార్గాలు పార్కింగ్ ప్రదేశాలు నిర్దేశించిన ప్రాంతాలను మాత్రమే భక్తుల వినియోగిం చుకోవాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు,

## డిప్యూటీ సీఎం వ్యక్తిగత సహాయకులు హఠాన్ మరణం

రద్దు చేసుకొని హుటాహుటిన బయలుదేరి ఖమ్మం చేరుకున్నారు. ఖమ్మం టీఎన్జీవోస్ కాలనీలో ఉన్న శ్రీనివాసరావు స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి భట్టి విక్రమార్క నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. విక్రమార్క మాట్లాడుతూ శ్రీనివాసరావు మరణ వార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. ఒక మంచి ఉద్యోగిని మంచి మనిషిని కోల్పోయామని బట్టి పేర్కొన్నారు. తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు ఐసిడిఎస్ లో ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నారు కాగా ఆయనను డిప్యూటీ సీఎం వ్యక్తిగత సహాయకులుగా నియమించుకున్నారు. దాదాపు ఆరు సంవత్సరాలుగా శ్రీనివాసరావు బట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకుడిగా పని చేస్తున్నారు. శ్రీని వాసరావు సోమవారం ఉదయం తన ఇంట్లో ఉండగా ఛాతిలో నొప్పి వచ్చినట్లు కుటుంబ సభ్యులకు చెబితే వారి సమీప బంధువు ఆర్ఎంపీ డాక్టర్ చూసి ఇది గ్యాస్ ట్రబుల్ లాంటిది కావచ్చు అని చెప్పారని ఆ వెంటనే కొద్దిసేపటికి ఇంటి మెట్లు ఎక్కుతుండగా మరోసారి నొప్పి రావడంతో ఇది గుండె పోటు అయి ఉండవచ్చునని హుటాహుటిన ఆసు పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. శ్రీనివాసరావుకు మొదటి భార్యకు ఇద్దరు సంతానం ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు మొదటి భార్య క్యాన్సర్ వ్యాధితో చనిపోగా ఆయన రెండవ వివాహం చేసుకున్నట్లు సమా చారం. శ్రీనివాసరావు మృతి చెందిన వార్త తెలుసుకొని బట్టి విక్రమార్కతో పాటుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, వైరా ఎమ్మెల్యే బానోతు రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్, మధిర నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు అధికారులు పెద్ద సంఖ్యలో శ్రీనివాసరావు ఇంటికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి ఘనంగా నివాళులు అర్పించారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

**రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ**

**మార్చిలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలు**

**28 నుంచి సభ్యత్వ పునరుద్ధరణ**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

జర్నలిస్టుల సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ ఆరోపించారు. అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) స్టీరింగ్ కమిటీ సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మం లో జరిగింది. ఈ సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ ఒక పక్క జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే మరో పక్క సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాజీ ధోరణిని అవలంభించబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన అక్రిడేషన్ల విషయంలో ఒక నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. హెల్త్ కార్డుల సమస్య కూడా పెండింగ్లో ఉందని పలువురు జర్నలిస్టులు సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా మహాసభలను మార్చి చివరి వారంలో వైరాలో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దీనితో పాటు మాటేటి వేణుగోపాల్ కన్వీనర్ గా క్రమశిక్షణ కమిటీని, మైసా పాపారావు కన్వీనర్గా, సభ్యత్వ స్కూట్నీ కమిటీని ఏనుగు వెంకటేటేశ్వరరావు కన్వీనర్ మహాసభల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలువురు జర్నలిస్టులను ఈ కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో పోరాట కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర బాధ్యులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, ఖమ్మం నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికాస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి తుమ్మల**

**కరస్పాండెంట్ లావణ్య వెల్లడి**

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 23 ప్రభాత వార్త



ప్రజ్ఞ శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ వికాస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు నేడు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలో ఉన్న వికాస్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు నేడు మంగళవారం అంబేద్కర్ భవన్ సమీపంలోని సీక్వెల్ రిసార్ట్స్ లేక్ యు క్లబ్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు నివేదికలు నిర్వహిస్తున్నట్లు వికాస స్కూల్ కరస్పాండెంట్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కానుండగా, అతిథులుగా పేమ అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు, 54వ డివిజన్ కార్పొరేటర్ ఎం. మంజుల, జి కాంతారావు ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను విజ్ఞప్తి చేశారు.




## టీజీ ఎస్‌బీడబ్ల్యూఎల్ దృష్టికి రోడ్లు, విద్యుత్‌లైన్ల ప్రతిపాదనలు

**- అన్ని అనుమతులు ఇవ్వాలని తీర్మాణం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 ః



పినపాక ఏజెన్సీలోని పలు రోడ్లు, విద్యుత్‌లైన్ల, పోడుభూములకు పట్టాలు, వలసగొత్తికోయ గ్రామాల అభివృద్ధి ప్రతిపాదనలకు రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు అనుమతులకు తీర్మాణం చేసిందని పినపాక ఎమ్మెల్యే, స్టేట్ బోర్డ్ ఆఫ్ వైల్డ్‌లైఫ్ మెంబర్ పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన సోమవారం ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్‌లో రాష్ట్రఅటవీశాఖా మంత్రి, టీజీ ఎస్‌బీడబ్ల్యూఎల్ వైస్‌చైర్మన్ కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నట్లు ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని పలు రోడ్లు, పోడుభూములకు పట్టాలు, కొత్తవిద్యుత్‌లైన్లు, పోడుభూముల్లో బోరు మోటార్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలను బోర్డు దృష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు తెలిపారు. పినపాక ఏజెన్సీలోని కరకగూడెం, గుండాల, అశ్వాపురం, బూర్గంపాడు, మణుగూరు మండలాల్లో రోడ్ల విస్తరణ కోసం ఫారెస్ట్ క్లియరెన్సు, అశ్వాపురం, మణుగూరు మండలాల్లో ఎకో టూరిజం అభివృద్ధి, వలసగొత్తికోయ గ్రామాల అభివృద్ధికి అనుమతులివ్వాలనే అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. అన్ని అనుమతులకు బోర్డు తీర్మాణం చేసిందన్నారు. ప్రధానంగా కరకగూడెం మండలంలో భట్టుపల్లి క్రాస్‌రోడ్డు నుంచి గుండాల మండలం మామకన్ను వరకు వయా ఆళ్లపల్లి మీదుగా బీటీరోడ్డు కొరకు, గుండాల మండలం నుంచి రంగాపురం వరకు వయా సాయినపల్లి, దామరతోగు బీటీరోడ్డుకు, అశ్వాపురం మండలం మొండికుంట నుంచి మామిళ్లవాయి, ఎలకలగూడెం నుంచి మనుబోతులగూడెం వరకు, బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ నుంచి పాండురంగాపురం రైల్వేస్టేషన్ వయా బత్తులనగర్ వరకు, మణుగూరు మండలంలోని కొండాపురం కోల్‌హ్యాండ్లింగ్ ప్లాంటు నుంచి ఖమ్మంతోగు వయా బుగ్గ వరకు బీటీరోడ్డు నిర్మాణాల ప్రతిపాదనలకు అనుమతుల తీర్మాణం చేసినట్లు తెలిపారు. అన్నిమండలాల్లో పోడుభూములకు పట్టాలున్న రైతులకు బోరు మోటారు, విద్యుత్‌లైన్ల ఏర్పాటు, పోడు పట్టాలు రాని అర్హులకు కొత్తగా పట్టాలు ఇవ్వాలని, వలసగొత్తికోయ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్నిఅనుమతులు ఇవ్వాలని కూడా తీర్మణం చేసినట్లు ఆయన తెలిపారు.

## జాతీయ అథ్లెటిక్స్ క్రీడారునికి నేతాజీ వాకర్స్ ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 ః



మణుగూరు నేతాజీ వాకర్స్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఏ.సతీష్‌కు రూ.10వేలు ఆర్థికసహాయం అందజేశారు. దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామానికి చెందిన ఆపక సతీష్ రాష్ట్ర, జాతీయస్థాయిలో అథ్లెటిక్స్‌లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి కేరళ కున్నాంకులంలో నిర్వహించిన ఆలిండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 100, 200మీటర్ల రన్నింగ్ విభాగాల్లో గోల్డ్, లాంగ్‌జంప్ విభాగంలో బ్రౌంజి పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఆసియా జాతీయ అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసి మణుగూరు నేతాజీ వాకర్స్ టీమ్ వారు వెంటనే స్పందించి మణుగూరు పట్టణంలోని శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరోషోరూమ్ యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వాకర్స్ సభ్యులు రావులపల్లి రామ్మూర్తి ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నేతాజీ వాకర్స్‌టీం సభ్యులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, సామా శ్రీనివాసరెడ్డి, కటకం సతీష్, వడ్డానం రమేష్, మైత్రి శంకర్‌రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు ఐక్యంగా హక్కులు కాపాడుకోవాలి

**- వచ్చేనెల 9న అఖిలభారత పద్మశాలీ మహాసభ**

**- తెలంగాణ పద్మశాలీసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్‌రావు**



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 ః

వచ్చేనెల 9న హైదరాబాద్‌లో జరిగే 17వ అఖిలభారత పద్మశాలీ మహాసభను జయప్రదం చేయాలని ఆసంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి మాచర్ల రామచందర్‌రావు పిలుపునిచ్చారు. మణుగూరు పట్టణంలోని పద్మశాలీ సంఘం భవన్‌లో ఆ సంఘం అధ్యక్షులు దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలీ కులబాంధవులందరూ ఐక్యతతో ఉంటూ హక్కులు కాపాడుకోవాలంటే చట్టసభల్లో ఉండాలని, రాజకీయంగా ఎదగాలని అన్నారు. కొండాలక్ష్మణ్‌బాపూజీ ఆశయాలకు అనుగుణంగా యువత బాపూజీ అడుగుజాడల్లో నడవాలన్నారు. అన్నిహక్కులు సాధించుకునేందుకు పద్మశాలీ కులబాంధవులందరూ ఏకంకావాలని పిలుపునిచ్చారు. మార్చి 9న 17న అఖిలభారత పద్మశాలీమహాసభ, తెలంగాణప్రాంత పద్మశాలీ సంఘం 8వ మహాసభ హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగనుందని ఆయన తెలిపారు. తొలుత మహాసభ ప్రచారపోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వర రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, చీఫ్‌అడ్వైజర్ గుండ్ల వెంకటేశ్వరరావు, సందా సత్యనారాయణ, చిలకా వెంకటరామయ్య, కొర్వి బసవయ్య, ఎనగాల వెంకన్న, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, జాగిరపు కనకయ్య, ఎర్రం రత్నాకర్, కానూరి రామకృష్ణారావు, వంగర ఏడుకొండలు, దాసరి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పేపర్‌లెస్ విధానంపై శిక్షణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సోమవారం పేపర్‌లెస్ విధానంపై రెండవవిడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అధ్యక్షతన పేపర్‌లెస్ విధానంపై ఏరియాలోని అన్నిగనుల అధికారులకు, ఆయా విభాగాల అధికారులకు ఐటీవిభాగం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి పేపర్‌లెస్ విధానం అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ఎఫ్అండ్ఏ) అనురాధ, పీకేఓసీ సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, ఎం.సత్యనారాయణ, సాయిల సురేష్, రామకృష్ణ, వి.రామేశ్వరరావు, ఓంకార్‌బాపు, నరేష్, రమ్య, శ్రీకర్‌తేజ, సాయిస్వేత, చంద్రకిరణ్, అరుణ్‌తేజ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాయో సీడ్స్ కంపెనీ మిరపపంట క్షేత్ర ప్రదర్శన

**-తెగుళ్ళను తట్టుకొని ఎక్కువ దిగుబడి ఇచ్చే గిళో 541 రకం**

**-టి ఎస్ ఎమ్ చెన్న శ్రీధర్**

పినపాక ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:

మండల పరిధిలోని వెంకటరావుపేట గ్రామంలో స్థానిక రైతులతో కలిసి తాయో సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో మిరపపంట క్షేత్ర ప్రదర్శనను సోమవారం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎక్కువ దిగుబడి సాధించిన గ్రామానికి చెందిన పోనగంటి రాంబాబును రైతుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కంపెనీ టిఎస్ఎమ్ చెన్న శ్రీధర్ మాట్లాడుతూ తాయో సీడ్స్ కంపెనీ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యమైన విత్తనాలను అందించి రైతుల మన్ననలను పొందుతుందన్నారు. అదేవిదంగా టిఎస్ 541 రకం తెగుళ్ళను తట్టుకోని కాయలు రంగుతో పాటు గింజలు ఎక్కువగా కలిగి బరువు వుంటాయన్నారు. చెట్టు కింద నుంచి పై వరకు దగ్గరగా కాయలు కాయడం వలన రైతులకు ఎక్కువ దిగుబడి వస్తుంది అన్నారు.ఈ రకం మిరపలోని నల్లి తెగులు తట్టుకోని దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్,చందనా సీడ్స్ ఇ బయ్యారం రాయల చంద్రశేఖర్,డీలర్ పోతురాజుల కళ్యాణ్, కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నరేందర్,విజయ్ రైతులు పాల్గొన్నారు.



## మండల గిర్ధావర్ గా భాద్యతలు చేపట్టిన గణపతిరావు

పినపాక ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:



మండల తహసీల్దార్ కార్యాలయంలో గిర్ధావర్ 1(ఆర్ఐ)గా సి హెచ్ గణపతిరావు సోమవారం భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అయన తహసీల్దార్ నరేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో ఇదే కార్యాలయంలో గణపతిరావు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. ప్రమోషన్ పై గిర్ధావర్ గా భాద్యతలు చేపట్టిన గణపతిరావుకు తహసీల్దార్ అద్దంకి నరేష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

కరకగూడెం, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,కరకగూడెం ఎస్ఐ తన సిబ్బందితో కలిసి మండల కేంద్రం లోని సీతారాంపురం గ్రామం వద్ద సోమవారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కరకగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్, పద్మాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ నోమన్ ఇద్దరు కలిసి 20 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని అశోక్ లైలాండ్ వాహనంలో అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకొని పంచనామా నిర్వహించి బియ్యాన్ని, వాహనాన్ని సీజ్ చేసి, ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## అవగాహన సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24 ః



మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జనవిజ్ఞాణ వేధిక ఆధ్వర్యంలో సోమవారం డార్విన్ జీవపరిణామ సిద్ధాంతంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు నిరంతరం సైన్స్‌పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞాణ వైఖరిని పెంపొందించడానికి జనవిజ్ఞాణవేధిక వారు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తలు డాక్టర్ షేక్ మీరాహుస్సేన్, మేరెడ్డి ఇంధ్రసేనారెడ్డి, యూటీఎఫ్ మండల ప్రెసిడెంట్ బొల్లు ఐలయ్య, యాక్షన్‌ఫర్‌ఇంటిగ్రేటెడ్ డవలప్‌మెంట్ ప్రతినిధి నాగుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో 420 ఆటోలకు కొత్త స్టిక్కర్లు..

ఇల్లందుటౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

ఇల్లందు పట్టణంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డిఎస్పి చంద్రబాను ఆధ్వర్యంలో 420 ఆటోలకు సోమవారం కొత్త స్టిక్కరింగ్ చేశారు. ప్రతి ఆటోకు ప్రత్యేక నెంబర్ కేటాయించడంతో పాటు డ్రైవర్, ఓనర్ వివరాలు నమోదు చేశారు. బండి నెంబర్‌తో పాటు డ్రైవర్ వివరాలను





పోలీస్ రికార్డులో నోట్ చేశారు. ఆటో స్టాండ్లలో సీరియల్ నెంబర్ ప్రకారం ఆటోలను రిజిస్టర్ చేశారు. ఈ కొత్త నెంబర్ విధానం ద్వారా ఆటోల గుర్తింపు మరింత సులభతరం కానుంది. జిల్లాలో ఎక్కడైనా ఆటో నెంబర్ చూసి సులభంగా గుర్తించగలం. అక్రమ ఆటోల నియంత్రణ కోసం ఈ చర్య కీలకమని పోలీసులు తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసం కొత్త స్టిక్కర్ల విధానం అమలు చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఆటోలపై ఇదే విధానం కొనసాగించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ మహానీయుడు..

### -ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే కోరం, ఎంపీ బలరాం





ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

బంజారాలతో పాటు అన్ని కులాలకు మంచి బోధనలు చేసి ఆదర్శంగా నిలిచిన మహానీయుడు సంత సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాం నాయక్ కొనియాడారు. సోమవారం పట్టణంలోని జెకె కాలనీ గ్రౌండ్ లో సేవాలాల్ 286వ, జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి సేవాలాల్ అన్నారు. కొండలు, కోనలపై ఉన్న వారిని విద్య, వైద్యం, సామాజిక, రాజకీయ రంగాలలో ఎదగాలని తపించిన వ్యక్తి సేవాలాల్ అన్నారు, అదేవిధంగా లంబాడాలకు క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉద్యోగాలు రావాలంటే ఎనిమిదో షెడ్యూల్లో కలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరమన్నారు. రానున్న తరానికి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా పెద్దలు నేర్పాలన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, నాయకులు మడుగు సాంబమూర్తి, దొడ్డ డా డానియల్, బోళ్ళ సూర్యం, మండల రాము, పలువురు బంజారా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుమ్మడిని విమర్శించడం అర్ధరహితం

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:




నియోజకవర్గ అభివృద్ధికి తన జీవితాన్నంత ధారబోసిన మచ్చలేని నాయకుడు గుమ్మడి నరసయ్యను కాంగ్రెస్ పార్టీ చోటామోటా నాయకులు విమర్శించడం అర్థరహితమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, యాకూబ్ షావలి అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించడంతోపాటు పాఠశాలల నిర్మాణం చేశారన్నారు. కుంటలు, పోయించారన్నారు. గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయించి వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వేలాది ఎకరాల పోడు భూములు గుమ్మడి నరసయ్య అండదండలతోనే ఏజెన్సీ ప్రజలు సాధించుకున్నారన్నారు. ఇల్లందులో బొగ్గు భావులు మూతపడడానికి, కార్మికుల తగ్గిపోవడానికి నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు తీసుకొచ్చిన నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు కారణం కాదా అని ప్రశ్నించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం అగ్ర పక్షాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఇల్లందు నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి, మూడు జిల్లాల్లో కలుపుతుంటే నాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదన్నారు. డీలిమిటేషన్ పేరుతో ఎక్కడో దూరంగా ఉన్న కామేపల్లి మండలాన్ని ఇల్లందులో కలిపి పక్కనే ఉన్న కారేపల్లి మండలాన్ని వైరాలో, గుండాల మండలాన్ని పినపాక లో కలిపారు అన్నారు. ఆ విధంగా కుట్రలు కుతంత్రాలుతో గుమ్మడి నరసయ్యను ఓడించారని తెలిపారు. ఇల్లందుతో పోలిస్తే అనేక ఎస్ టి నియోజకవర్గాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న విషయం తెలుస్తుందన్నారు ఈ విషయాన్ని పరిశీలించకుండా కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీలను అమలు చేయకుంటే కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కోరం కనకయ్య సీతారామ ప్రాజెక్టుపై దృష్టి సారించి ఇల్లందు నియోజకవర్గానికి సాగునీరు అందే విధంగా కృషి చేయాలని, లేని పక్షంలో చరిత్రహీనుడుగా మిగిలిపోతాడు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బుర్ర వెంకన్న , ఎదలపల్లి సావిత్రి, మల్లెల వెంకటేశ్వర్లు, అజ్మీర బిచ్చ తదితరులు ఉన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకోవాలి

దమ్మపేట,ఏజెన్సీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి గెలిపించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ కుమార్, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.హనుమంతరావు పిలుపునిచ్చారు. విద్యారంగనికి కేటాయించిన నిధులను 100 ఖర్చు చేసిన వ్యక్తి తన నెలసరి గౌరవ వేతనాన్ని విద్యారంగానికి ఖర్చు చేసిన నిజాయితీపరుడు నిస్వార్ధ ఉపాధ్యా య ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.పెండింగ్ లో ఉన్న 317 బాధితుల సమస్యలు పరిష్కారం కావాలన్నా, పెండింగ్ బిల్స్ రావాలన్నా, పి అర్ సి, డి ఏ లు సిపిఎస్ పోవాలన్న ఐటీడీఏ గురుకులాలలో కేర్ టేకర్ పోస్టులు మంజూరు కావాలన్నా, పాఠశాలలో టైం టేబుల్ మారాలన్న ఈనెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకోవాలని కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.



## మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం

తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

ఆర్ఎస్ఎస్, బిజేపి, ఫాసిస్టు, కార్పోరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కె. లాల్‌మియా అన్నారు. ఫిబ్రవరి 28న ఢిల్లీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమైక్య వాదాలను కాపాడేందుకు ఫెడరలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరుకునే అన్ని శక్తులతో మనం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ అధ్యక్షులు నాగుల్‌మీరా, సతీష్, రామకృష్ణ, వెంకటి చందర్‌రావు, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆత్మగౌరవం కోసం నర్సిరెడ్డి ని గెలిపించండి

ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

వరంగల్‌ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఎస్ యుటిఎఫ్, టి పి టి ఎఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి ఉపాధ్యాయుల ఆత్మగౌరం నిలబెట్టాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి విజ్ఞప్తి చేశారు. మండలంలోని సుభాష్ నగర్ వద్దనున్న బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సిరెడ్డి గెలుపు ద్వారా అవకాశవాదులకు, అవినీతిపరులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలని పిలుపునిచ్చారు. ఇతరులు గెలిస్తే ఉపాధ్యాయుల ఆత్మగరాన్ని అధికార పార్టీకి తాకట్టుపెట్టే అవకాశం ఉందన్నారు. గత 6 సంవత్సరాలుగా నర్సిరెడ్డి ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పీఈటిలు, వేలాదిమంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని గుర్తు చేశారు. తనకు మంజూరైన నియోజకవర్గ నిధులను 100 పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారన్న విషయం తెలిసిందే అన్నారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడమని, అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందని నమ్మకం ఉందని లేకపోతే పోరాడడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతినెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీ లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్లుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలలో ఆమోదం పొందినప్పటికీ పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు ఉపాధ్యాయ సంఘాలు పట్టణంలో పర్యటించి ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సామినేని పూర్ణచంద్రరావు, టిపిటిఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వరలక్ష్మి, కిషోర్ సింగ్, భాగ్యరావు, మహేష్, సురేందర్, రవికుమార్, జయరాజు, తావూరియా, రాంబాబు, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.



## పోలీసుల అదుపులో పేకాట రాయుళ్ళు

దమ్మపేట ఏజెన్సీ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి రూ : 5600 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఎస్ వ్యానును స్వాధీనం చేసుకున్నమని, మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మల్లేశ్వర స్వామి అభిషేకంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**దమ్మపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మార్కెట్ కమిటీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉదయం మండల పరిధిలోని ముష్టిబండ సమీపంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ భువన సుందరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిర్వహించిన అభిషేకంలో తుమ్మల పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావు గంగాధర్‌రావు, కోశాధికారి చందా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్‌ను పరిశీలించిన మంత్రి తుమ్మల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌజ్‌ను సోమవారం పరిశీలించారు. ములకలపల్లి మండలం పూసుగూడెం పంప్ హౌస్ డెలివరీ పాయింట్ కాల్వలను పరిశీలించిన తుమ్మల ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. అదే విధంగా యాతలకుంట టెన్నల్ పనులు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పనులపై సమీక్ష నిర్వహించారు.



## తునికాకు 50 ఆకుల కట్టకు రూ.5లు ఇవ్వాలి

### -తునికాకు మోడెం పనులు ప్రారంభించాలి

**దమ్మపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

తునికాకు మోడెం నరికించే పనులు ముమ్మరంగా చేపట్టి తునికాకు 50 ఆకుల కట్టకు రూ.5 ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. సోమవారం మాస్‌లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, ప్రగతిశీల మహిళ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యలపై డిటికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని, తునికాకు యూనిట్‌లను వేలంపాటలు నిర్వహించాలని, గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే పనులకు గతం మీద 25శాతం అదనంగా రేట్లు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బిడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా గోదాములు నిర్మించాలని కోరారు. సహజమైన ఆదాయ వనరు అయిన తునికాకు సేకరణ వేసవిలో పేదలకు, ఆదివాసీలకు ఉపాధి కలుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అనిచెప్పుకునే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే తునికాకు సేకరణపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్సం ముత్యాలరావు, పండూరి వీరబాబు, జుంజనూరి ముక్తేశ్వరి, రోకోల అనిల్‌కుమార్, నాగరాజు, జగదీష్, నాగవల్లి, గంగాధర నాగమణి, కౌలూరి పద్మ, శంకర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ నియోజకవర్గంలో నర్సిరెడ్డిని గెలిపించండి

### -టీఎస్ యుటిఎఫ్ , టిపిటిఎఫ్

**బోనకల్. ప్రభాతవార్త:**



ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం ,నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పారుపల్లి. నాగేశ్వరరావు, తేజావత్. వెంగళరావు, టీఎస్ యుటిఎఫ్ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరి. వీరబాబు పిలుపునిచ్చారు. సోమవారం బోనకల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సి రెడ్డి గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేశారని, అనేక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించారని మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉపాధ్యాయ, అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. నర్సి రెడ్డి మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసి నిబద్ధతతో వ్యవహరించారని, ఉపాధ్యాయ సమస్యల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నారని, అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని, పాలకుల ఉపాధ్యాయ వ్యతిరేక వైఖరిని ధైర్యంగా ప్రశ్నించారని ,గత ఆరు సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఆదర్శవంతమైన పనితీరు కనబరిచారని ,తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను పూర్తిగా పాఠశాలల, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కావున ఉపాధ్యాయ, అధ్యాపకులు సంఘాలు, అనుబంధాలతో నిమిత్తం లేకుండా ఏ విధమైన ప్రలోభాలకు గురికాకుండా, విలువలకు కట్టుబడి పనిచేస్తున్న ఉద్యమ నాయకులు అలుగుబెల్లి నర్సి రెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటుతో గెలిపించాలని, శాసనమండలిలో కామన్ టీచర్ వాయిస్ వినపడే విధంగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. యాకుబ్ పాషా, టీఎస్ యుటియఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, సద్దా బాబు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు వేడుకలు

**బోనకల్ , ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు రానున్న ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కావాలని. మంచి ఫలితాలు సాధించి కళాశాలకు మంచిపేరు తేవాలని, క్రమశిక్షణ తో మెలగాలని సూచించారు. అదేవిధంగా అధ్యాపక, అధ్యాపకేతర సభ్యులందరూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన శ్రీ ఏడునూతుల రామకోటేశ్వరరావు, శ్రీమతి సరోజిని దంపతులు బోనకల్ కళాశాలలో వివిధ గ్రూపుల లో చదువుతూ పబ్లిక్ పరీక్షల లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థుల కు నగదు పురస్కారాలు అందిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఎం.పి.సి.,బై.పి.సి.,సి.ఇ.సి.,హెచ్.ఇ.సి. గ్రూపుల లో మొదటి స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థుల కు రెండువేల రూపాయలు, చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన విద్యార్థులలో మొదటి స్థానం లో నిలిచిన విద్యార్థికి కి ఐదువేల రూపాయల నగదు బహుమతులను అందించారు. ఆ దంపతులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలో విద్యార్థులు తమ ఆటపాటలతో అందరినీ అలరించారు.




## ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఫిజియోథెరఫీ

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

మండల విద్యావనరుల భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరఫీ శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కె కుమారి మండలంలోని పలు పాఠశాలల ఆవాస ప్రాంతాల్లోని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరఫీ చేసి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ కా ్యంప్‌లో చేసిన సాధనను తరచూ ఇంటి వద్ద సాధన చేయడం ద్వారా మంచి పలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిపిఐ పట్టణ మహాసభ

### -నూతన పట్టణ కార్యదర్శిగా విజయ్‌కాంత్

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ అయిన నేపధ్యంలో సోమవారం సిపిఐ పట్టణ మహాసభను నిర్వహించారు. స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా గల సిపిఐ పేద ప్రజలకు ఇచ్చిన నల్లమల్ల గిరిప్రసాద్ నగర్‌లో జరిగిన మహాసభలో ముందుగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. కాగా 58కౌన్సిల్ సభ్యులతో నూతన టౌన్ కమిటీని ఎన్నుకున్నారు. 13మందితో కార్యవర్గం ఏర్పాటు చేయగా పట్టణ కార్యదర్శిగా నూకవరపు విజయ్‌కాంత్‌ను, సహాయ కార్యదర్శిగా సయ్యద్ జాకీర్, జక్కం బలరామ్, జోగి రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ నూతన టౌన్ కమిటీలో ఎన్నికైన ప్రతీ ఒక్క కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు చురుకుగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. అదే విధంగా నరాటి ప్రసాద్ మాట్లాడుతూ అశ్వారావుపేట మున్సిపాలిటీ అయిన నేపధ్యంలో త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతీ కార్యకర్తని చైతన్య పరచి ఈ బూర్జువ పార్టీలు మనకు చేస్తున్న అన్యాయం ప్రజల్లోకి తీసుకువెళ్ళి ఎన్నికలకు సిద్ధం కావల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, పఠాన్ జలాల్, చీపుర్ల సత్యవతి, రిజ్వాన, చెన్నారావు, రసూల్‌బి, సూర్య కుమారి, రమేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్, రిటైర్డ్ ఎఇ కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఎంఇఓ ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ ప్రసాద్, నవాబ్ పాషా, విజయలక్ష్మి, సైకాలజిస్ట సుప్రియ తదితరులు పరీక్షలంటే భయం వీడి ఒత్తిడిని దూరం చేస్తే విజయంమనవెంటే ఉంటుందని సూచించారు. ఒత్తిడిని తగ్గించుకోవాలంటే సూచించిన నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్త ప్రభాకరాచార్యులు, చలపతిరావు, ప్రవీణ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలపై ప్రత్యేక పోస్టర్‌లు

**దమ్మపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దమ్మపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటోలపై ప్రత్యేక పోస్టర్‌లను ఏర్పాటు చేశారు. ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో దమ్మపేట మండలంలోని అన్ని ప్యాసింజర్ ఆటోలకు టాప్ నెంబర్‌లు, ఆటో డ్రైవర్ యొక్క పూర్తి వివరాలు అదే విధంగా చుట్టుపక్కల పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన అధికారుల ఫోన్ నెంబర్‌లు, షిటీం యొక్క ఫోన్ నెంబర్‌లు కలిగిన పోస్టర్‌లను అంటించారు. ఇంకా ఎవరైనా ఆటో డ్రైవర్‌లు టాప్ నెంబర్‌లు తీసుకోకుండా ఉంటే స్టేషన ్‌కు వచ్చి తీసుకోవాలని ఎస్ఐ సూచించారు.



# గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా నీటి సమస్య నర్సరీ ఉపాధి హామీ పనులు గుర్తింపు వేసవిలు వచ్చే వ్యాధులు ఇతర అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉన్న ఆవాసాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. రిపేరింగ్ బోర్లు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. గ్రామాల్లో వాటర్ ట్యాంకర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కలె పంచాయతీలలో ఉపయోగంలో ఉన్న బోర్లను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు రోజువారి నేటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ కు సంబంధించి పైపుల లీకులు ఉంటే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు సంబంధించి పనులను గుర్తించి చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన నిబంధనలు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను చేపట్టడంతో పాటు నీటి సమస్య తెల్లగా తలెత్తకుండా చూడాలన్నారు. అదేవిధంగా వేసవిలో ఎండ తీవ్రత వల్ల సంభవించే వడదెబ్బ వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల వైద్యాధికారి సురేష్ తెలుపుతూఎండలో ఎక్కువగా తిరగడం వల్ల గుండె లయ తప్పుతుందన్నారు. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతు. మెదడు కూడా సమతుల్యత కోల్పోతుందన్నారు. వడదెబ్బ వల్ల శరీరంలోని నీటి శాతం కోల్పోయి. చెమట పట్టడం నిలిచిపోతుందన్నారు . తక్షణమే వైద్య సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ ఏపీవో బి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి జాతరకు ముస్తాబవుతున్న శివ క్షేత్రాలు

## బుధవారం కోటిలింగాల మహా జాతర ప్రారంభం

కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటిలింగాల



దేవాలయం గేట్ కారేపల్లి పంచాయతీ పరిధిలో గల రామలింగేశ్వర ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబవుతున్నాయి. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సబ్ డివిజన్ లో అతిపెద్ద రెండవ జాతరగా ప్ర సిద్ధికెక్కింది కోటిలింగాల జాతర మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ప్రారంభం కానున్నది. స్వయంభు డిగా పూజలు అందుకుంటున్న శివాలయం మహాశివరాత్రికి ముస్తాబు అవుతుంది . అయితే ప్రతి సంవత్సర ఈ ఆలయానికి విచ్చేసిన భక్తు లు తలస్నానాలు చేసుకునేందుకు నేడు బుగ్గ వాగు ఉపయోగం లేకుండా పోయింది. వాగులో కలువ తామర నాడుమొక్కలు అల్లుకుని స్నానా లు చేయడానికి వీలులేకుండా అయింది. ఆలయా నికి విచ్చేసిన భక్తులకు స్థానాలకు ఏర్పాట్లు చేయడంలో కమిటీ సభ్యులు చెస్తున్న యత్నాలు ఫలించేట్టు లేదు. ఇకపోతే జాతర రోజున అనేక మంది భక్తులు తమ పెద్దలకు తర్పణాలు వదులుతారు.ప్రతి సంవత్సరం కోటిలింగాల్లో జరుగు జాతరకు చుట్టూ పక్కల మండలాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు చేసి శివలింగాన్ని సందర్శించుకోవడంతోపాటు భక్తుల శివనామస్మ







రణ తో ఈ ప్రాంతమంతా మారుమోగుతుంది. కోటిలింగాల వాగు వద్ద కాకతీయుల కాలం నుండి శివుడు స్వయంభువుడిగా కొలువు తీరాడు. ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం, 3088 శివలింగాలు నాగేంద్రుడు వంటి ఆకృతలతో ప్రతిష్టించి ఆలయ విశిష్టతను ఇనుమడింప చేశారు. ఆలయ కమిటీ భక్తులు కోసం చలువ పందిళ్లు వేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున ప్రారంభమైన ఈజాతర నిర్విరామంగా మూడు రోజుల పాటు కొనసాగుతుంది. గత కొన్ని సంవత్సరాంగా పోలంపల్లికి చెందిన గిరిజనులే జాతరకు సంబందించి ఏర్పాట్లను చేస్తున్నారు. ఈజాతరను తిలకించడానికి కారేపల్లి కామేపల్లి ఇల్లందు టేకులపల్లి బయ్యారం, గార్ల మండలాలు నుండి వేలాది మంది భక్తులు తరలివస్తారు. కోటిలింగా లుగా ప్రసిద్ధి చెందిన వైపక్షేశంలో భక్తులు సమీపంలోని బుగ్గవాగు తలస్థానాలు ఆవరించి శివలింగాన్ని సందర్శిచుకోని ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం వివరీతంగా ఎండలు పెరుగుతుం డటంతో జాతరకు వచ్చే ప్రజలకు కమిటీ చేసి ఏర్పాట్లు ఇబ్బంది కరంగా మారాయి. శివరాత్రి రోజున వంద మంది భక్తులు ఎండలోనే నిల్చని శివలింగాన్ని ముదర్శించాల్సిన పరిస్థితి నెలకొన్న ది. ఆలయ పరిసరాలలో సరైన ఖాళీ ప్రదేశం లేకపోవడంతో పాటు రహదారి సౌకర్యం అంతం తమాత్రంగానే ఉంది. భక్తులకు త్రాగు నీటిన మస్య ప్రతిసంవత్సరం ఇబ్బందిగా మారింది. ఇటీవలే మహబూబాబాద్ రోడ్డు సమీపంలో కిలోమీటర్ పరిధిలో ఉన్న కోటిలింగాలకు బీటీ ఏర్పాటు చేయడంతో భక్తుల కష్టాలు నెరవేరాయి ఆదే విధంగా కారేపల్లి, కామేపల్లి మండలాల నుంచి వచ్చే ప్రజలు రోడ్డు మార్గం. ఇబ్బందికరంగా ఉండటంతో కిలోమీటర్ కు పైగా కాలినడకన వచ్చి గుడికి చేదుకోవాల్సి ఉంటుంది. ఈమార్గంలో కోటిలింగాల చెక్ డాం కాలినడక మార్గం ఇబ్బందికరంగా మారడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంత పెద్ద జాతర నిర్వహిస్తున్న పర్యవేక్షణ లోపం ఉండటంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. దేవాదాయశాఖ స్వాధీనంలోకి ఈ జాతరను తీసుకోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని మండల వాసులు కోడుతున్నారు. అదే విధంగా మహాశివరాత్రి రోజున గేటుకారేపల్లి సమీపంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నారు. దీనిలో భాగంగా బుధవారం నుండి మూడు రోజలు పాటు జరిగే కార్యక్రమాలకు ఇక్కడకు చేరుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా. దేవాదాయ శాఖ సిబ్బంది. తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు సంబంధించి కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఎస్సై ఎన్ రాజారాం పోలీస్ సిబ్బంది విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. నిర్వహణ కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. జాతర విజయవంతం అయ్యేలా సహకరించాల్సిందిగా ప్రజలను కోరారు.

# దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిధులు విడుదల

కారేపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు దశల వారీగా నిధులు విడుదలవుతాయని తక్కువ వ్యయంతో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఈ ఈ శ్రీనివాసరావు ఎంపీడీవో సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు తెలిపారు. సింగరేణి మండలంలో పైలట్ గ్రామం గా గుర్తించిన కొత్త తండా పంచాయతీలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. పైలెట్ గ్రామంలో ఎంపిక చేసిన 17 మందికి ఇండ్లు మంజూరు కాగా విడతల వారీగా వారికి నిధులు అందజేయడం జరుగు తుందని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించే స్థలం వెడల్పు 18 ఫీట్లు, పొడవు 22 ఫీట్లు ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మిచుకునే లబ్దిదారులకు బిస్మిట్ లెవల్, డోర్ లెవల్, స్లాప్, ప్లాస్టింగ్ చేసిన తర్వాత నాలుగు విడతలుగా డబ్బులు విడుదల చేస్తారని సూచించారు. మొదట తమ సొంత స్థలంలో ముగ్గు వేసి క్రమంలో గ్రామ కార్యదర్శి సమాచారం అందించి ముగ్గు వేసిన ఫోటోలను ఆన్లైన్లో పంపిస్తే నిర్మాణానికి అను మతి లభిస్తుందన్నారు. బేస్మెంట్ లెవల్ లో మొ దటి విడుదల లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ లోరెండవ విడతగా లక్ష రూపాయలు, స్లాబ్ లెవ ల్లో రెండు లక్షల రూపాయలు, నిర్మాణం పూర్తి అయిన తర్వాత కలర్ వేసే సమయంలో లక్ష రూపాయలు విడుదల అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో హరి నాయక్ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## గమిడి కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రముఖులు

కారేపల్లి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన గమిడి నరసింహారావు మాతృమూర్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆమె స్వగృహం నందు దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దశదినకర్మల్లో మండలానికి చెందిన ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు భానోత్ రామ్మూర్తి, నర్సింగ్ శ్రీనివాసరావు, అడప పుల్లారావు, గుగులోతు శ్రీను, ముత్యాల సురేష్, వాకాటి సురేష్, కడియాల సుధాకర్, కమలాపురం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం

వైరా,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో గల పురాతనమైన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం ఈ నెల26 నుండి జరగబోయే మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వాహకులు



అవసరమైన ఏర్పాట్లతో ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే శ్రీరామలింగేశ్వరస్వామి వారి అనుగ్రహం కోసం సమస్త పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు, కుటుంబ సమేతంగా తరలివచ్చి దర్శించుకోవాలని ఆలయ ఉత్సవ కమిటీ సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాశివరాత్రి మహోత్సవాలు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శ్రీరామలింగేశ్వరస్వామి వారి కరుణ కటాక్షాలకు పొందలగలరని, శ్రీరామలింగేశ్వరస్వామి ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి జాతర కోసం భారీ బందోబస్తును పోలీస్ వారు నిర్వహిస్తున్నారు. స్నానాల లక్షీనమపురం శ్రీరామ లింగేశ్వరస్వామి దేవస్థానం ఈ నెల26 నుండి జరుగు మహాశివరాత్రి జాతర పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ పనులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకల ఏర్పాట్లు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పలు సూచనలు చేశారు. అధికారులు, ఎంపిడివో, డిప్యూటీ తహశీల్దార్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, ఆర్టిసి, ఇరిగేషన్ వైద్యాధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆర్టిసి అధికారులు భక్తుల కోసం వైరా నుండి లక్ష్మీపురం గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు.

## కామేపల్లిలో వైభవంగా ప్రారంభమైన మందిర వార్షికోత్సవాలు

కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



కామేపల్లిలో అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి స్మృతి మందిర వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో సోమవారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారి పాదపూజ, అర్చనలు, అనంతరం హరే రామ నామ సంకీర్తన సప్తాహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, కేశగాని వెంకటేశ్వర్లు, మహంకాళి రామ నర్సయ్య, నాగుకుమార్, నగేష్, నాగభూషణరావు, సాయికుమార్, రఘుకుమార్, కేసగాని నాగయ్య, వనం సూర్యప్రకాష్, మోసం కృష్ణమూర్తి, కోటగిరి రాము, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన శివ భక్తుల ఇరుముడి

దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 40 రోజుల నుంచి శివమాల ధరించి పూజలు చేసిన భక్తులు సోమవారం దామ్మపేట అర్బన్ కాలనీలోని రామాలయం సన్నిధిలో గురుస్వామి అవసరాల లక్ష్మీ నరసింహ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. శివ మాలలు వేసుకున్న స్వాములు గత 40 రోజుల నుంచి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మహాశివరాత్రి పర్వదినం నాటికి స్వాములు ఇరుముళ్ళు ధరించి శ్రీశైలం మల్లికార్జున స్వామి సన్నిధికి ఎల్లటానికి సిద్ధమయ్యారు. గత 20 సంవత్సరాల నుంచి ఈ శివ స్వాములకు పశ్చిమగోదావరి జిల్లా మక్కిన వారి గూడెం గ్రామానికి చెందిన అవసరాల లక్ష్మి నరసింహ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా దమ్ము పేటలో ఈ ఏడాది కూడా మాలలు ధరించిన స్వాములకు సోమవారం ఇరుముడి కార్యక్రమంలో నరసింహస్వామి పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గురుస్వామి కందుకూరి శీను స్వామి, పలువురు స్వాములు పాల్గొనడం జరిగింది



# ఎన్టీఆర్ కాలనీ ఇల్లు పరిశీలించిన సింగరేణి బృందం

**-వార్త కథనాలకు స్పందన**

సత్తుపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో బాంబ్ బ్లాస్టింగ్ కు దెబ్బతిన్న ఇళ్ళను మరమ్మత్తులు చేయించేందుకు జరుగుతున్న పనుల తీరును కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు ఎస్ఓటు జీఎం జీవి కోటిరెడ్డి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి. శ్రీనివాస్ డివై ఎస్స్ సి( సివిల్) రవికుమార్ సూపర్వైజర్ రంజిత్ లా బృందం సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న వాటిల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదికంగా ఉంటున్నాయని బాధితుల ఆరోపణ మేరకు వార్త దినపత్రికలో రెండురోజులు గా కథనాలు ప్రచురించటం జరిగింది. కథనాలకు స్పందించిన సింగరేణి యాజమాన్యం పై అధికారుల బృందాన్ని ఇల్లు నిర్మాణాలు తీరును పరిశీలించటానికి పంపించడం జరిగింది. నిర్మాణాలు తీరును పరిశీలించి కాలనీ వాసులను అధికారుల బృందం అడిగి తెలుసుకుని మీరు దగ్గరుండి పనులు చేయించుకోవాలని బాధితులను అధికారులు సూచించడంజరిగింది. కాలనీలో మిగతా ఇల్లు కూడా త్వరగా టెండర్లు పిలిచి ఈ వేసవికాలం లోపే అన్ని ఇల్లు పూర్తి చేయాలని అధికారుల బృందానికి బాధితులు విజ్ఞప్తి చేశారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**మానవత్వం చాటుకున్న డాక్టర్ మట్ట.**

సత్తుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవా ర్త



ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి నుంచి కిష్టారం వైపు ఇంటికి వెళ్తున్న వ్యక్తిని వెనకనుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొంటతో తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి సత్తుపల్లి సమీపంలో జరిగింది. స్థానికుల వివరాలు ప్రకారం మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన పాలకుర్తి శీను సత్తుపల్లి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికొస్తుండగా సత్తుపల్లి కిష్టారం సమీపంలోని సింగరేణి వద్ద కు రాగానే వెనకనుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యా రక్తస్రావం అవుతున్న పాలకుర్తి శ్రీనును అటుగా వస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సంఘటన ప్రదేశం వద్ద ఆగి స్వయంగా అంబులెన్స కు సమాచారం ఇచ్చి స్థానిక ప్రభుత్వ హాస్పటల్కు పంపించి వైద్యం చేయించారు. మానవతా దృక్పథంతో డాక్టర్ మట్ట దయానందు విజయ్ కుమార్ స్వయంగా పరిశీలించి ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి సీరియస్గా ఉంటంతో పాలకుర్తి శీనును మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు పంపించడం జరిగింది.

# విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే భవితకు పునాది వేసుకోవాలి

తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే భవితకు పునాది వేసుకోవాలని ఖమ్మం బిషప్ సగలి ప్రకాశం కోరారు. సోమవారం డాన్‌బాస్కో పాఠశాలలో పాఠశాల విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి బాలలదే రేపటి సమాజం అని, యువత ప్రాథమిక దశలోనే భవితకు పునాది వేసుకుని ఐక్యంగా కలిసిమెలిసి ఉండాలని కోరారు. హిందువులు భగవద్గీత, ముస్లింలు ఖురాన్, క్రైస్తవులు బైబిల్ చదవడం భక్తి భావాలతో ముందుకు సాగడం శుభపరిణామం అన్నారు. యువత రేపటి సమాజం గర్వించదగేలా ఉన్నతశిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నృత్య పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ థోమస్, జ్వన్నిస్, ఫాదర్ ప్రదీప్‌రెడ్డి, శ్రీకాంత్, రాజేష్, రవి, జోసెఫ్ జస్టిన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన బాసాటి

తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామంలో గల శ్రీ సోమలింగేశ్వర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ కమిటి చైర్మన్ బాసాటి వెంకట కృష్ణ, దేవాలయ ధర్మకర్త పూజల నారాయణరావు, గౌరవ అధ్యక్షుడు గుర్రం నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ విలాసారపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను సోమలింగేశ్వరస్వామి దేవాలయ కమిటి చైర్మన్ బాసాటి వెంకట కృష్ణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు బాసాటి కృతజ్ఞతలు తెలిపారు.



# 17వ వార్షికోత్సవానికి ముస్తాబైన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం

తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల సందర్భంగా ఆలయాన్ని అందంగా అలకరించారు. 26 ఉదయం మంగళతోరణాలతో అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, 27న అఖండ సాయి నామం, పల్లకీ సేవ, సాయి నాథుని విగ్రహాల ఊరేగింపు, రాత్రి గం.7.00లకు సాంస్కృతిక కార్యక్రమాలు, 28న పూర్ణాహుతి హోమం, అభిషేకం, లక్ష్మీగణపతి హోమం అనంతరం మధ్యాహ్నం వ ు ప ా ౕ అన్నదాన కార్యక్రమం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.






# సత్తుపల్లి నుండి నీలాద్రికి 25 ప్రత్యేక బస్సులు

**-డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**

సత్తుపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి నుండి నీలాద్రి కి 25 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి సోమవారం పత్రికలకు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు మహాశివరాత్రి రోజు 26 తెల్లవారుజామున 3:00 నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి నీలాద్రి కి పెద్దలకు చార్జి 50 రూపాయలు పిల్లలకు చార్జి 30 రూపాయలుగా ఉన్నట్లు డిఎం రాజ్యలక్ష్మి తెలిపారు. భక్తుల రద్దీని బట్టి అవసరమైతే మరిన్ని బస్సులు నడిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆమె వివరించారు. సత్తుపల్లి నుండి కిష్టారం, లంకపల్లి, రామచంద్రపురం మీదుగా నీలాద్రి చేరుకుంటుందని ఆమె అన్నారు. తిరుగు ప్రయాణం రామచంద్రాపురం, ఏరుగట్ల మీదుగా మండాలపాడు ద్వారా సత్తుపల్లి బస్సు చేరుకుంటుందని భక్తులు ఈ విషయాన్ని గమనించాలని డి ఎంకోరారు. భక్తుల సౌకర్యార్థం నీలాద్రికి అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని డిఎం రాజ్యలక్ష్మి ఈ సందర్భంగా కోరారు.



# కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**-ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

సత్తుపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి గని మేనేజర్ రాజేశ్వరరావు ను కోరారు. జె.వి.ఆర్ ఓసి లో ఈపి ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ దగ్గర్లో ఉన్న డంపర్లు నడపడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని చర్చించారు. నూతనంగా హెచ్.ఈ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐ.ఈ.డి నాన్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సూపర్వైజర్ స్టాప్ పలు సమస్యల పరిష్కరించాలని , మహిళ ఉద్యోగులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని , సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , క్రషర్స్ క్యాబిన్స్ మరమ్మతులు చేపించాలని , యాక్టింగ్ చేసే ఉద్యోగులకు యాక్టింగ్ మాస్టర్ వచ్చే విధంగా చూడాలని , ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ ఇప్పించాలని తదితర సమస్యలపై మేనేజర్ తో రజాక్ చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేనేజర్ హామీ ఇవ్వడం జరిగిందని రజాక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు ( జి.ఎం చర్చల ప్రతినిధి ) గౌస్ ( బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ) , తీగల క్రాంతి కుమార్ ( బ్రాంచ్ సెక్రటరీ ) , సీతారామరాజు ( బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ )రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , నాయకులు రాజశేఖర్ , సందీప్ , హరికుమార్ , చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్ , బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఏఐ విద్య ప్రోగ్రామ్ పైలెట్ ప్రాజెక్ట్ కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 12 ప్రాధమిక పాఠశాలలు ఎంపిక

**-ఖమ్మం జిల్లాలో 6, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 పాఠశాలలు ఎంపిక**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:* రాష్ట్ర పభుత్వ ప్రాధమిక స్థాయిలో చదువుతున్న పాఠశాల విద్యార్థులలో కనీస అభ్యర్థన సామర్థ్యాలను పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ప్రోగ్రామ్ అమలులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 12 ప్రాధమిక పాఠశాలలను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసింది. వీటిలో ఖమ్మం జిల్లాలో 6 ప్రాధమిక పాఠశాలలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6 ప్రాధమిక పాఠశాలలు ఎంపికైనాయి. ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండల కేంద్రం లోని సింగారెడ్డిపాలెం పాఠశాల, ఎన్‌ఎస్‌పి ఖమ్మం, మల్లెమడుగు, పాండురంగాపురం, సత్తుపల్లి, రాజేంద్రనగర్ ప్రాధమిక పాఠశాలలు ఎంపికైనాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హన్మాన్‌బస్తీ, కేటిపిఎస్‌కాలనీ, వికలాంగుల కాలనీ, తాతగుడి సెంటర్, పాలకొయ్యతండా, ఓల్డ్ కొత్తగూడెం, ప్రాధమిక పాఠశాలలు ఎంపికైనాయి. సోమవారం సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు ఏఐ ద్వారా ఎఫ్‌ఎల్‌ఎస్ ప్రోగ్రామ్‌ను జిల్లా విధ్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఒకటి నుంచి





అయిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏఐ విద్య అందించనున్నారు. ఎంపికైన పాఠశాలలో కంప్యూటర్ లాబ్‌లు ఏర్పాటు చేసి ఎక్స్ స్టెప్ ఫౌండేషన్ ఏఐ లెర్నింగ్‌టూల్స్ అయిన అసిస్టెడ్ లాంగ్వేజ్ లెర్నింగ్ (ఏఎల్ఎల్), అసిస్టెడ్ మాథమెటిక్ లెర్నిం గ్ (ఏఎంఎల్)ను ఇన్‌స్టాల్ చేస్తున్నారు. 1నుంచి 5వ తరగతుల విద్యార్థులు ఎఫ్‌ఎల్‌ఎన్ ద్వారా నేర్చుకున్న అంశాలను కంప్యూటర్ ముందు చదివితే ఎర్రర్స్ (లోపాలు) గుర్తిస్తుంది. తదనుగుణంగా ఉపాధ్యాయులు ఆయా విద్యార్థులు ఏయే అంశాలలో వెనకబడి ఉన్నారో గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రామ్ అమలుకు సంభందించి సంభందిత పాఠశాలల హెడ్మా స్టర్‌లు, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ హెడ్‌మా స్టర్‌లు, సిఆర్‌పిలు, ఏఎంవోలు, డిఈవోలకు జూమ్ ద్వారా ఇప్పటికే శిక్షణ పొందారు.

**-ఏఐ విద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది**
**-హరి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు, సింగారెడ్డిపాలెం పాఠశాల**



ప్రాధమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి సామర్థ్యాలు పెంపొందించేందుకు ఏఐ విద్య ఎంతో ఉపయోగపడుతుందని సింగారెడ్డి పాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు హరి శ్రీనివాసరావు వెల్లడిం చారు. దీని వలన మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని స్థానిక 'ప్రభాత వార్త'కు ఆయన తెలిపారు. ఏఐ విద్య అమలుకు గాను తాను హెడ్మాస్టర్‌గా పని చేస్తున్న సింగారెడ్డిపాలెం పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎంపిక చేయడం పట్ల హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

**- 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్**

**- ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:* ఈ నెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నేడొక ప్రకటన లో తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు



నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎంసీసీ, టీం సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఈ ప్రకటన లో వెల్లడించారు.

# వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థలదాతలకు ఘన సన్మానం

**ముత్యాలమ్మ తల్లి ,పోతురాజు విగ్రహాలను అందజేస్తాం**

*కామేపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో



సోమవారం నిర్వహించిన అభయాంజనేయస్వామి, ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి శంకుస్థాపనకార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య సారథ్యంలో మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు రాయల వీరన్న,ఉపాధ్యక్షులు చల్లా వీరన్న పాల్గొని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం పక్షాన ముత్యాలమ్మ తల్లి విగ్రహం, పోతురాజు విగ్రహం అందజేయడం జరుగుతుందన్నారు.స్థలదాతలు కీర్తిశేషులు రాయల ఎల్లయ్య కుమారులు రాయల వెంకన్న,





నాగేశ్వరావు, వీరన్న, కృష్ణ, దేవెండ్ల వెంకటయ్యలను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య, సహాయకార్యదర్శి ఎస్.మల్లయ్య, డి.నాగేశ్వరరావు, సిహెచ్ రమేష్, రాజు, గ్రామ అధ్యక్షులు రాయల జగనాధం, ఉపాధ్యక్షులు చల్లా వీరన్న, శ్రీనివాసరావులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎలక్ట్రిక్ వైరింగ్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:* ఎలక్ట్రిక్ వైరింగ్‌లో 30 రోజుల శిక్షణా తరగతులను విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతికశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వైరింగ్‌లో విద్యార్థులకు, యువకులకు ఏర్పాటు చేసిన 30 రోజుల శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగే ఈ సర్టిఫికెట్ కోర్సు శిక్షణలో కళాశాల విద్యార్థులే కాకుండా స్థానిక యువత కూడా హాజరై మెళుకువలు నేర్చుకుని సర్టిఫికెట్ పొందవచ్చునని ఆమె చెప్పారు. కోర్సు ట్రైనర్ నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఎలక్ట్రిక్ రంగానికి ఉన్న ప్రాధాన్యతను వివరించి చెప్పారు. ఈ కోర్సు వల్ల విద్యార్థులు స్థానికంగా ఉపాధి అవకాశాలను పొందవచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



ఏఐ ద్వారా ఎఫ్‌ఎల్‌ఎస్ ప్రోగ్రా మ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.సోమశేఖరశర్మ వెల్లడిం చారు. సోమవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ప్రోగ్రామ్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవికుమార్, సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల హెడ్మాస్టర్‌హరి శ్రీనివాసరావు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జి.రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఛైర్మన్ బి.నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించండి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:* ఈ నెల 27వ తేదీన జరుగనున్న ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపర్చిన ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ ఐక్యవేదిక సంఘాల నాయకులు మందడపు శ్రీనివాసరావు, తొర్తి గురవయ్య, భాణోత్ రామారావు, తేజావత్ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. నర్సిరెడ్డి గెలిస్తే ఉపాధ్యాయులు విజయం సాధించినట్లేనని వారు అన్నారు. గత ఆరేళ్లుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా నర్సిరెడ్డి వ్యవహరిస్తున్నారని వారు చెప్పారు.

# నట్టడవులు నడివీధికి నడిచొచ్చాయి

**కర్మవీరులకు నిత్య"అ" మంగళం**

**ఛత్తీస్‌గఢ్ బాలకార్మికుల వెట్టిచాకిరీ**

**దళారీల శ్రమ దోపిడీ**

**మధ్యవర్తిత్వానికి భారీ కమీషన్లు**

**తెలంగాణా భూభాగంలోకి వేలాదిమంది అమాయకులు**

**ఆ రాష్ట్రంలో ఉపాధి లేకే భారీ వలసలు**

**ఇందులో మైనర్ బాలికలే అత్యధికం**

**దారిద్ర్యాన్ని రూపుమాపలేని చట్టాలు**

**దశాబ్దాలు గడుస్తున్నా ఇదే దౌర్భాగ్యం**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

"శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదనీ..కష్టజీవులకు కర్మవీరులకు నిత్య మంగళం నిర్దేశిస్తూ.." అంటూ శ్రీశ్రీ మహాకవి తన "మహాప్రస్థానం"లో శ్రామిక శక్తి కి ఇచ్చిన ఆశీర్వాదాలు., ఎన్నితరాలు గడిచినా ప్రాతఃస్మరణీయమే. కూలీనాలీ చేసుకుని కండలు కరిగించే వర్గాలను ఆయన "కర్మవీరులని" ఉవాచించడం అది ఆయనకే చెల్లు. అదే వరుసలో ఈ కష్టజీవులకు "నిత్య మంగళం" జరగాలనీ శ్రీరంగం వారు నిర్దేశించారు. స్వస్తివాక్యాలు సంధానిస్తూ.,స్వర్ణవాద్యాలు సంరావించారు. కానీ దేశానికి సా వ్వతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు దాటిపోతున్నా.,మన శ్రమైక జీవనానికి సౌందర్యమేది ? మంగళమేది ? ఫట్టుమని పదారేళ్లయినా నిండని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర వలస గిరిజన బాలబాలికలు మన తెలంగాణా భూభాగంలో వెట్టి చాకిరీ చేస్తుంటే చూస్తూ ఎలా అన్నం తినగలం. మరి ఇది "అమంగళం" కాక మరేంటి ? ఎక్కడివారైనా మరెక్కడికైనా భూక్తికోసం వలస వెళ్ళడాన్ని ఇక్కడ తప్పు పట్టట్లేదు. అది నేరం కూడా కాదు. ఐతే ఉదాహరణకు ఒక్క అశ్వారావుపేట పట్టణంలోనే వేల సంఖ్యలో ముక్కుపచ్చలారని ఆ ఆదివాసీ బిడ్డలు అనుభవిస్తున్న నరకాన్ని కళ్ళారా చూశాక ఈ వ్యాసాన్ని రాయాలనిపించింది. తలితండ్రుల ఆలనాపాలనలో గారాబంగా పెరగాల్సిన వయస్సులో ఈ అభాగ్యులంతా ఫ్యాక్టరీల్లో, భవననిర్మాణ విభాగాల్లో, ఇతరత్రా అనేక రంగాల్లో బానిసలుగా బతుకుతుంటే సభ్య సమాజం కనీసమైనా జాలి చూపి నిట్టూర్చాలి. వాళ్ళ జన్మస్థానాల్లో ఈ పాటి పనులు కూడా చేసుకు బతకడానికి గతిలేనప్పుడు మరి ఇలా వలస రాక ఏం చేస్తారు పాపం. ఐతే బాధాకరమేమంటే ఆ బాల కార్మికుల్ని దిగుమతి చేసుకోవడం, వాళ్ళ కష్టంతో వ్యాపారాలు చేసి లక్షలు గడించడం వంటి చర్యలు కళ్ళనీళ్ళు తెప్పిస్తున్నాయి. కొందరు దళారీలు ఆ రాష్ట్రంలోని అక్కడి బ్రోకర్లతో కాం ట్రాక్టులు కుదుర్చుకుని, పెద్దసంఖ్యలో బాలబాలికలను తెప్పించుకుని ఇక్కడ క్యాంపులు పెడుతున్నారు. ఇందాక చెప్పినట్లు పారిశ్రామిక, లేదా భవన నిర్మాణ అవసరాలకు ప్రధానంగా ఈ స్థానిక దళారీలు వారి వద్ద కట్టుబడిపోయిన మైనర్ కూలీలను సప్లయ్ చేస్తున్నారు. ఎవరైతే శ్రమిస్తారో వాళ్ళమీద పలుకుతున్న కూలీరేటేమిటో వాళ్ళకే తెలియదు. దీన్ని మధ్య దళారీ నిర్దేశిస్తారు. ఉదాహరణకు ఒక మైనర్ రోజు కూలీని ఆ దళారీ రూ.600 గా ఖరారుచేసి పనిలోకి పంపుతాడు. వీళ్ళని ఎవరైతే ఎంగేజ్ చేసుకుంటారో ఆ కాంట్రాక్టర్లు., ఈ కూలీని నేరుగా ఆ మైనర్‌లకు ఇవ్వడానికి వీల్లేదు. వారాంతంలో "బ్రోకర్" చేతికే ఇవ్వాల్సి ఉంటుంది. ఆపైన అతని దయ కర్మవీరుల ప్రాప్తం. కేవలం రోజుకు రూ.400కి మించి ఇవ్వడంలేదని తెలుస్తున్నది. అంటే ఒక రోజుకు ఒక తలపై ఈ మధ్యవర్తికి లేదా సప్లయిర్‌కి రూ.200 గిట్టుబాటు అవుతుందన్నమాట. ఇలా వందలసంఖ్యలో బాలబాలికలు వీళ్ళ గుప్పిట్లో నలిగిపోతున్నారు. దీన్ని బట్టి చూస్తే ఈ శ్రమదోపిడీ ద్వారా ఎన్ని లక్షలు గడిస్తున్నారో, కష్టపడకుండా కూర్చుని ఎలా ధనవంతులవుతున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈసందర్భంగా ఇంకో ముఖ్యమైన మాట చెప్పడం మరిచాం. కష్టపడి చమటోడ్చి పనిచేసే వారిని శ్రీశ్రీ మహాశయుడు "కర్మవీరులని" నిర్దేశించారు కదా. కానీ 14ఏళ్ళ లోపు వయసున్న బాలబాలికలతో అసలు ఇలా చాకిరీనే చేయించకూడదు. అందువల్ల ఈక్యాటగిరి ఈ కోవలోకి రానేరాదు. కాకపోతే పోలికకోసం ఇలా వాడుకోవాల్సి వచ్చింది. సరే అసలు విషయంలోకి మళ్ళీ వెళితే.,పెద్దసంఖ్యలో దిగుమతి చేసుకున్న ఈ పసికందులచేత వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. సాయంత్రం 6 దాటినా కొన్నిచోట్ల (అశ్వారావుపేట చుట్టుపక్కల) పీక్కుతింటూ కనీస మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. నెలల తరబడి వీళ్ళు వాళ్ళ తలితండ్రులకు దూరంగా దుర్భరజీవనాన్ని సాగిస్తున్నారు. కొందరికైతే కేవలం ఒకే జత బట్టలు. రోజూ సాయంత్రం ఉతుక్కోవడం తెల్లారి వేసుకుని పనిలోకి రావడం. సరయిన ఆహారం వేళకుండదు. అయినవారి ప్రేమకు దూరం. బడుల్లో ఉండాల్సిన బాల్యంలో అష్టకష్టాలు. అందునా ఉన్నఊర్లో కాదు. వేల కిలోమీటర్ల దూరంలో భాష తెలియని చోట అగచాట్లు. ఇలా ఒకటికాదు చెప్పుకుంటూ పోతే వాళ్ళ బాధలను రోజులతరబడి చెప్పుకోవచ్చు. దళారీలను కూడా తప్పు పట్టడం సరికాదేమో. ఇంకోటేమంటే అసలు ఈ ఛత్తీస్‌గఢ్ వలస కూలీలే లేకపోతే అశ్వారావుపేట తో సహా చుట్టుపక్కల ఎక్కడా ఇక్కడిపుల్ల తీసి అక్కడ పెట్టే శ్రమశక్తే దొరకడంలేదు. ల్యాబర్ టైట్ అయ్యారు. మరి ఈ పరిస్థితుల్లో స్థానిక అవసరాలకు ఆ బాలబాలికలే దిక్కయిపోవడం, దళారీకూడా ఎంతో కొంత ఆశించడం ఒకరకంగా అనివార్యమే.

======================

### నివారి ంచలేని చట్టాలు

===================

బాల కార్మిక వ్యవస్థని అడ్డుకోడానికీ అలానే 9-14 ఏళ్లవయసు మధ్యగల బాలబాలికల విద్యను ప్రోత్సహించడానికీ దేశవ్యాప్తంగా ఎన్నో చట్టాలను రాసుకున్నాం. అవేవీ అక్కరకు రావడంలేదు. నేషనల్ ఛైల్డ్ లేబర్ ప్రాజెక్ట్(ఎన్‌సిఎల్‌పి), ఇంటిగ్రేటెడ్ ఛైల్డ్ ప్రొటక్షన్ స్కీం(ఐసిపిఎస్) వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలెన్నో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి పేరుకి రికార్డుల్లో ఉన్నాయి. పేద బాలల బ్రిడ్జ్‌ఎడ్యుకేషన్, వృత్తివిద్య, మధ్యాహ్నభోజన సదుపాయం, స్టైఫండ్, వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని నిర్దేశించుకున్నా ఫలితాలు శూన్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 ప్రకారం 14ఏళ్ళ లోపున్న బాలబాలికలను కూలీలుగా తయారుచేయకుండా, చదివించాలని చెబుతున్నది. తదనుగుణంగానే కేంద్ర కార్మికశాఖ అనేక చర్యలు తీసుకున్నా వెనుబడ్డ ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల పిల్లలకు ఈ న్యాయం అందడంలేదు. బస్తర్ రీజియన్‌లోని కొండగోన్, నారాయణ్‌పూర్, జగ్దల్‌పూర్, కన్‌కేర్, జష్పూర్, సూరజ్‌పూర్, రాయ్‌గర్, ప్రాంతాలనుంచే బాలబాలికల వలసలు అధికంగా ఉన్నాయి. ఈ ఛైల్డ్ ట్రాఫికింగ్ మీద ఛత్తీస్‌గఢ్ లో కూడా అనేక ఫిర్యాదులు అక్కడి పోలీస్‌కి అందుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2018లో కొండగాన్ ఎస్‌పి సుశీల్‌కుమార్‌కి కొందరు తలితండ్రులు ఈమేరకు కంప్లయింట్ ఇచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయి. తమ పిల్లలను వెట్టిచాకిరీ కోసం ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేస్తున్నారని, ఇక్కడ చెప్పిన ధర కాకుండా దోపిడీ చేస్తున్నారనేది ఆ ఫిర్యాదు సారాంశం. ఈ క్రమంలో ఆ రాష్ట్రంకూడా వలస అంశంమీద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తున్నది. ఏదిఏమైనా దీన్ని మానవీయకోణంలో చూడాలి. ఈ సమాజ రుగ్మతను అగ్గితో కడిగేయాలి. నట్టడవులు నడివీధికి నడిచి రాకుండా చూడాలి. నట్టడవులు అంటే అనాగరికమనే భావనకోసం పోల్చినది. ఇంతటి అధునాతన పోకడలకు అలవాటుపడ్డ మన సమాజంలోని ఆ నట్టడవులు నడిచిరాకుండా, ప్రతీ మనిషీ మనిషిగా బతికే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమీద ఉంటుంది.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను





పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను మంగళవారం సాయంత్రం లోగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన షేక్ అసీఫ్, తన కుమారుడు షేక్ సూరజ్ ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో చేర్పించి అనారోగ్య కారణంగా ఒక రోజులోనే ఇంటికి తిరిగి తీసుకొని వచ్చామని, కళాశాల వారు ఒక్క రోజుకు 15,500 ఫీజు కట్ చేసుకున్నారని, తనకు తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.మధిర ప్రాంతానికి చెందిన కాటారపు జయరాజు తన కుమార్తె ఇంటర్ చదువుతుందని జనన ధృవీకరణ పత్రం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నానని, తన కుమార్తెకి త్వరగా బర్త్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొర్సా ప్రభాకర్ తాము 1985 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, 2022 లో తమకు మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఆర్వోఎఫ్ఆర్ సర్వే వచ్చిందని, పట్టాదారు పాసు పుస్తకం మాత్రం ఒక ఎకరం 6 గుంటలకు మాత్రమే వచ్చిందని, మిగిలిన రెండు ఎకరాల మూడు గంటల భూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ పెనుబల్లికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్లు వేణులోపాల్, విద్యాచందన**

కొత్తగూడెం, ఫిబ్రవరి 24 - ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. చర్ల మండలం వీరాపురం గ్రామానికి చెందిన కర్ల నాగేశ్వరరావు వీరాపురం గ్రామంలో సర్వే నంబర్. 22/2 లో 4950 సెంట్ల భూమిని సరిహద్దులు తెలుసుకొనుటకు ఇప్పటికే చర్ల తాసిల్దార్ కార్యాలయంలోదరఖాస్తు చేసి వున్నానని కావున వీరాపురం గ్రామంలో నాకు సంబంధించిన భూమిలో సర్వే నిర్వహించి సరిహద్దులు చూపించవలసిందిగా కోరారు. అన్నపురెడ్డి పల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన బొమ్మ కంటి కుమారి గత 25 సంవత్సరాలుగా పూరి ఇంటిలో నివసించుచున్నామని తాజాగా జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే లిస్టులో నా పేరు నమోదు కాలేదని నాది తాటాకు ఇల్లు కానీ సర్వే చేసేవారు ఇంటి ఫోటో తీయకుండా సిమెంట్ కాంక్రిట్ స్లాబ్ అని తప్పుగా నమోదు చేసినారని ఇందిరమ్మ ఇళ్ల లిస్టు అర్హుల జాబితాలో ప్రాధాన్యత కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖకు ఎండార్స్ చేశారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణ**

**ఇంటర్ పరీక్షలకు 72, పదవ తరగతి పరీక్షలకు 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలిపదవ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం , ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :**
రాబోయే ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ..అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 72, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 97 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 6వ తారీఖున ఒక సెట్,10వ తారీఖున రెండవ సెట్ ప్రశ్నా పత్రాలు జిల్లాకు వస్తాయని, వీటిని ట్రెజరీ రూమ్ లో భద్రపరిచి, జిల్లాలో 6 రూట్ లలో ప్రశ్నా పత్రాల తరలింపు ఉంటుందని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 6 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ లో సిట్టింగ్స్ స్క్వాడ్ ఉంటుందని, వీరందరికీ స్పష్టమైన ఆర్డర్స్ అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను రవాణా శాఖ అధికారి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద స్థానిక సంస్థల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ శాఖ ద్వారా జవాబు పత్రాలు సరిగ్గా పంపేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా క్లోస్డ్ కంటెయినర్ లలోనే జరగాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి త్రాగునీటి సరఫరా ఉండే విధంగా సంబంధిత మున్సిపల్ అధికారులు లేదా గ్రామీణ నీటి సరఫరా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.పి.ఓ. ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఆర్టిసి, విద్యుత్, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, పోలీస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగు నిబంధనలు ప్రతి ఒక్కరుకచ్చితంగా పాటించాలి

**ఓటర్లకు భద్రత రీత్యా సమస్యలు సృష్టించవద్దు**

**ఆత్మ రక్షణ పేరిట మారణ ఆయుధాలు నిషేధం**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక 163 సెక్షన్ అమలు**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు హెచ్చరించారు, సోమవారం రాత్రిఈ మేరకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు, ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందన్నారు, 25వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు పాటించాలని కోరారు, ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా ఉండరాదని రెచ్చగొట్టడం కవ్వింపు చర్యలు పాల్పడడం మంచి పద్ధతి కాదని సూచించారు, ఎవరైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన అతిక్రమించిన చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు, ఓటర్లను ప్రభావితం చేసే విధంగా డబ్బు మద్యం ఉచిత కానుక ద్వారా భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు, ఎన్నికల గడువు ముగిసిన తర్వాత ఐదుగురికి మించకుండా మైకులు స్పీకర్లు లేకుండా ఇంటికి ప్రచారం చేస్తున్న వారికి ఈ ఆంక్షలు వర్తించవని పేర్కొన్నారు విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అటవీ శాఖ కేంద్ర బలగాలు హోంగార్డులు ప్రత్యేక పోలీస్ బలగాలకు నిషేధ ఆంక్షలు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు, ఎన్నికల నియమావళి నిబంధనల పాటిస్తూ వారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు, పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైనా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు, కిలోమీటర్ దూరం వరకు ఆత్మ రక్షణ పేరుతో కర్రలో తుపాకులు మారణాయుధాలతో సంచరించడం నిషేధించామన్నారు, తమ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షలు సమయంలో మైకులు స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయకూడదని వివరించారు, వ్యక్తులు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకాట్లు చిత్రాలు గుర్తులు ప్రదర్శించడం చట్టబద్ధ అధికారులకు బంగం కలిగించే విధంగా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం సహించబమన్నారు,

# ముందస్తు అడ్మిషన్ లు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

**పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్**




**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న నారాయణ,శ్రీచైతన్య ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి. డి. ఎస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణ కాలేజీ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లుపాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్ ,ఈ టెక్నో , ఫౌండేషన్ ,ఈటెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కాలేజీ పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే కాలేజీ లను రాన్ చేస్తూ కనీసం అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నా అధికారులకు ఇవి కనిపించడం లేదా అని వారిని వారు ప్రశ్నించారు. కాలేజీ లలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసి రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, చట్ట విరుద్ధంగా కరపత్రాలు, బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంత మంది పి ఆర్ ఓ లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున తక్షణమే విద్యాశాఖ అధికారులు, పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చెప్పాడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు వినయ్, సాధిక్, యశ్వంత్, నసీర్, అశోక్, అన్వేష్, గణేష్, మహేష్, రాజేష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు

## గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్ఫోర్స్‌మెంట్ టీం

**పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

ఆంధ్రా – ఒరిస్సా సరిహద్దు నుంచి హైదరాబాద్‌కు వయా భద్రాచలం, పాల్వంచ మీదుగా ఎండు గంజాయిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్‌మెంట్ టీం ఈసై సుంకరి రమేష్, సిబ్బంది పాల్వంచలోని నవభారత్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హోండీ డ్రీమ్ యుగ బైక్ ఏపీ 20 ఏపీ 4968 మీద ఐదు కేజీల ఎండు గంజాయిని మర్రి సాయితేజ, కట్ల వివేక్‌రెడ్డిలు తరలిస్తూ పట్టుబడ్డారు. ఈ గంజాయి ఏవోబీ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని సమాచారం మేరకు పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ రెండు లక్షలు ఉంటుందని సీఐ రమేష్ తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనపర్చిన సీఐతో పాటు హెచ్‌సీ కరీం, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకటేష్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్‌లను డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ బీవీ కమలాసన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ గణేష్, తిరుపతిలు అభినందించారు.



## వైభవంగా ఆంజనేయ విగ్రహాప్రతిష్ఠ మహోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

అత్యంత వైభవంగా శ్రీ భక్తంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవం తెలగ రామవరం గ్రామం లోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సోమవారం జరిగింది. శ్రీ సీత రామ లక్ష్మణ హనుమాన్, శ్రీ ముత్యాలమ్మ, బొడ్రాయి ల తృతీయ వార్షికోత్సవ ము సందర్భంగా మూడు రోజులు జరిగే వార్షికోత్సవ ములో భాగంగా రెండవ రోజు మేళా తాళాల తో డప్పు వాయిద్యాలతో వేద మంత్రాలతో ముందుగా గణపతి పూజా శ్రీ సీతరామస్వామి లకు పంచాభిషేకం, హోమం , భక్తంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠ అత్యంత వైభవం గా జరిగింది. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖేలో ఇండియా పోటీల్లో ఉషు క్రీడాకారిణికి కాంస్య పతకం

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

ఈ నెల 19వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఖేలో ఇండియా ఉషు మహిళీ లీగ్‌లో మన జిల్లా ఉషు క్రీడాకారిణిలు భావన కాంస్య పతకాన్ని కైవసం చేసుకొని 3వ స్థానంలో నిలిచారు. చైత్ర వర్షిణి సాగర్ ప్రతిభ కనపర్చారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి క్రీడాకారులను అభినందించారు. ఉషు అసోసియేషన్‌ను ప్రోత్సహించారు. ఉషు జిల్లా కార్యదర్శి రఘును అభినందించారు.



## స్నేహితుడి జ్ఞాపకార్ధం... క్రికెట్ టోర్నమెంట్

### - మూడు రోజులుగా విజయవంతంగా పోటీలు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

తమ స్నేహితుడు తమతో భౌతికంగా లేకపోయినా తన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ తోటి స్నేహితులంగా అతని జ్ఞాపకార్ధం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ముందుకొచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం సాధన గ్రౌండ్‌లో ఈ నెల 22వ తేదీ నుంచి శ్రావణ్‌కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌కు బాల్‌సింగ్, రఫీ, కిరణ్, వికాస్‌లు స్పాన్సర్ చేశారు. బాల్‌సింగ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. గత మూడు రోజులుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.




## ఐక్యతగా ఉందాం...రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడుదాం

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఉన్న దళితులందరూ ఐక్యతగా ఉండి రిజర్వేషన్ల పెంపు కోసం కృషి చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. ఆశాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిపితే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, దళిత సమాజం ఈ కుట్రను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, నాయకులు జెట్టి మోహన్, జెంజర్ల కృష్ణమూర్తి ( జె కె ), దాసరి అశోక్, కేడం రాము, సృజన్, పురుషోత్తం, రాధారాపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 24 – ప్రభాతవార్త:**

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా సేవలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర కన్వీనర్, టీఎస్‌టీటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ఎస్టి గర్ల్స్ హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు షీల్డ్, ప్యాడ్, పెన్ను, స్కెల్, పెన్సిల్ బహుమతులుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, ఎస్టీ హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, ఏఎన్‌ఎం ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కలసాని వీరయ్యకు నివాళులర్పించిన నాయకులు

**తల్లాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన కలసాని వీరయ్య పెద్దకర్మ కార్యక్రమానికి నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి సింహాద్రి యాదవ్, మొర్రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, నల్లబోతు మోహన్‌రావు, తోడేటి లింగరాజ్, బండారి ప్రభాకర్, కన్నెబోయిన రవి, రాచబంటి వంశీ, పెద్దలు తదితరులు పాల్గొని వీరయ్య కుటంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



## సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు

**కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మండల పరిధిలోని హనుమాతండా, వాచ్యానాయక్ తండా గ్రామపంచాయితీలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో రెండు గ్రామాలకు చెందిన రైతులు సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. రైతుల అభ్యర్ధన మేరకు సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో రెండు గ్రామపంచాయితీలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు, సబ్ కలెక్టర్‌కు ఈ సందర్భంగా రైతులు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా శివకుమార్ నాయక్, బానోత్ పంతులు, బానోత్ లాల్‌సింగ్, గుగులోత్ హనుమ తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

### -పుల్లయ్య బంజర్ రోడ్‌లో అప్పయ్య దేవాలయ

### ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు...

**కల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

రేపు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం తిరునాళ్ళలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఎం. వీరస్వామి ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు, ఈఓ ఎస్‌విడి ప్రసాద్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

చారిత్రకమైన కాకతీయుల నాటి ఆలయం..

ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్వరరావు 11వ శతాబ్దంలో కాకతీయుల కాలం నాటి చారిత్రకమైన చరిత్ర కలిగిన అప్పయ్యస్వామి ఆలయం ఒకటి. దశాబ్దాల పాటు భక్తులచే పూజలు అందుకుంటున్న అప్పయ్య ఆలయానికి ప్రత్యేక స్థానం ఉంది. అటువంటి చరిత్ర కలిగిన శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. శివరాత్రికి మూడు రోజుల పాటు జరిగే జాతరకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహం పొందాలని కోరుకున్నట్లు తెలిపారు. లింగాకారంలో వెలసిన స్వామి వారికి అభిషేకం చేసినట్లయితే కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులు భక్తి శ్రద్దలతో కమిటి నియమ నిబంధనలు పాటిస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తిరునాళ్ళకు వచ్చే పిల్లలు, పెద్దలను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.